REGD : No. H 18

విడిప్రతి 0-20పై.

18-3-66 శుక్రవారం

జమీందారైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 11

ఈ వదంతి ఎమిటో?

రాజధానినుండి ఒక వదంతి వినివించింది. నిజమా? వూహాగానమా? అనేది తెలియలేదు. కనిగిరి రిజర్వాయరుక్రింద రెండవకారు సీటి విషయంలో ముఖ్యమంత్రి తోక్యం కల్గించుకోడం శ్రీ ఏ. సి. కి కొంత మనసు నొప్పించిందని; దానిపై శ్రీ సిలం సంజీవరెడ్డిగారితో ఒకమాటచెప్పి కాను మంత్రిత్వానికి రాజీనామాచేయ సంకల్పించానని పారు ఎవరితోనో యాథృచ్ఛగా అన్నట్లు వినికిడి. అయితే వారు ఆ స్వల్పవిషయానికి అంత తొందరపడరని వ్రాయ్కనే ఇంకొక మాట.

2 వేల ఎకరాల రెండవకారుకు ప్రభుత్వానుమతి

నెల్లూరులో శ్రీ ఏ.సి. చే పరిష్కరింపబడవలసిన ఈ చిన్న సమస్య రాజకీయరూపందాల్చి రాజధానివరకు వెళ్లవలసివచ్చింది!

బ్యాంకిబురిడీ: పొలిస్‌రిపోర్టు

'దేవసహాయా'లుకూడా బత్తుళ్లే!

(మా ప్రత్యేక ప్రతినిధి)


కనిగిరి రిజర్వాయరుక్రింద రెండవ కారుకు నెల్లూరులో అనుమతి నిరాకరింప బడగా, హైదరాబాదులో పొందింపబడింది. జిల్లా కాంగ్రెస్ విప్లవవర్గ విజయ వరంపరలో ఇదొక అంశంగా పేర్కొనబడు తున్నది. దానితో మనం ఏకీభవించినా ఏకీభవించకపోయినా, నెల్లూరులో ఏదైనా జరుగతగని ప్రతికూలం జరిగితే నిన్నటి వాతో నోరుమూసుకొని కూర్చోవలసిన అవసరం లేదనిమాత్రం ఈ సంఘటన చాటుతున్నది.

12 తేది పి డబ్ల్యు. డి. శాఖ కార్యదర్శి శ్రీ పి. కృష్ణస్వామి పేరుతోవున్న వుత్తరువు ప్రకారం కనిగిరి రిజర్వాయరు ఈస్టరన్ చానల్ రైతుల విజ్ఞప్తిని, నెల్లూరు చెరువుకు నంబందించి కొండయ్యగారి కోర్కెను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి; కలెక్టరుతో సలహా వడి పైవిధంగా వుత్తరువులు జారీ చేస్తున్నట్లు ఈ వుత్తరువులో వుదహరింప బడింది.

కనిగిరి రిజర్వాయరుక్రింద అదనవు ఆయకట్టుకు అనుమతి లభించడం రాజకీయంగా కాంగ్రెస్ విప్లవవర్గానికి అనంద కారణమైతే; రెండవకారు సాగు అవకాశం కలుగడం అరైకాంగానికి సంతోషహేతువైంది. ఇప్పుడు సదరన్ చానల్ క్రింద మూడు తొమ్మిదివేల ఎకరాలకు అనుమతి ఇచ్చివున్నారు. ఈ రెండువేల ఎకరాలు చేరినప్పుడు, రిజర్వాయరులో సీటిని బట్టి ఒకటిరెండు తడులకు తగ్గవచ్చునని ఇంజనీరింగు శాఖవారు అభిప్రాయ పడుతున్నట్లున్నది. కలెక్టరుగారుకూడా అదనంగా అనుమతించేట్లుంటే కె.సి. కెనాల్ సీరు దించుకోవలసిన అవసరం కలుగవచ్చునని తన రిపోర్టులో తెలియజేశాడని అనధికార వర్తమానం. రిజర్వాయరుక్రింద అనుమతించిన తర్వాత ఏదోఒకదిదంగా ప్రభుత్వం సీరు నరఫరాచేయుటకు ప్రయత్నిస్తుందిదాని, పైర్లను ఎండబెట్టదుగదా!

నెల్లూరు చెరువుక్రింద రెండవకారుకు అదనవు విస్తీర్ణాన్ని అనుమతించ వలసిందిగా శ్రీ ఏ. సి. కొండయ్యగారు కోరారని; కాని ఇప్పటికి 2900 ఎకరాలకు అనుమతించి వున్నందువల్ల, అదనవు విస్తీర్ణానికి సరిపడు సీరులేనందువల్ల, ఈ సంవత్సరం అదనవు విస్తీర్ణానికి సీటిసౌకర్యం కల్గించే వీలులేదని ఆ వుత్తరువులోనే పేర్కొన బడింది.

కనిగిరి రిజర్వాయరు ఈస్టరన్ చానల్ రైతుల విజ్ఞప్తిని, నెల్లూరు చెరువుకు సంబందించి కొండయ్యగారి కోర్కెను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి; కలెక్టరుతో సలహా వడి పైవిధంగా వుత్తరువులు జారీ చేస్తున్నట్లు ఈ వుత్తరువులో వుదహరింప బడింది.



ఇటీవల నెల్లూరులో జరిగిన ఆంధ్ర పెన్షన్ టోర్నమెంట్సు ఫైనల్స్ అట సందర్భంలో తీయబడిన చిత్రం. ఎడమ నుండి కుడికి వరుసగా : జి. వి. రెడ్డి (టోర్నమెంట్సు కమిటీ కార్యదర్శి), ఎన్. హర్షవర్ధనరావు – గోపాలరావు (విన్నర్స్), కలెక్టర్ శ్రావణకుమార్, ఎన్. పి శరణ్యా, మోహనరాజ్, సత్యనారాయణరావు (రన్నర్స్) బాబూరావు (టోర్నమెంట్సుకమిటీ సహాయ కార్యదర్శి) (ఫోటో : ఎతిరాజ్)

రెండువేల ఎకరాల అదనవు సాగుకు అనుమతించడమనేది చాల చిన్నవిషయం. అసలు పి.డబ్ల్యు.డి శాఖకు, అందులో అరైమంత్రికి అదొకలెక్కలోని విషయమే కాదు. మామూలురోజుల్లో అయితే, నడిచవ్వడులేకుండా జరిగిపోయి వుండేది. 1941 నుండి అవిధంగానే జరుగుతున్నది శ్రీ ఏ. సి. ఆశాఖకు అధ్వర్యం వహించిన తర్వాతకూడా జరుగుతున్నది. గత రెండేళ్లలో అనధికారికంగానే ఎంతో అదనవు సాగు అనుమతించబడింది. అటువంటప్పుడు ఈసంవత్సరం మాత్రం తద్వ్యతిరేకంగా ఎందుకు జరగాలి? ప్రతిసంవత్సరం తనదగ్గరకు రైతులురావడం, అడగడం, తాను సహాయపడడం జరుగుతుండినది. ఈసంవత్సరం హైదరాబాదుకు పోవలసిన అవసరాన్ని, ముఖ్యమంత్రి ప్రమేయం పెట్టుకోవలసిన అవసరాన్ని ఏ. సి. ఎందుకు కల్గిందాలి? రాజకీయం కాకుంటే దీనికి వేరేకారణమేదుబి? ఏమైనా ఈ విషయంలో ఏ. సి. పొరపాటు చేశారనే చెప్పాలి. కాను పొందవలసిన అరిక్కతను ఇతరులకు అప్పగించాడనే చెప్పాలి.

ఇంకో విషయం ఒక మిత్రునిద్వారా విన్నాను. రైతు రాయబారవర్గం ముఖ్య

—కొరవ 4 వ పేజీలో

విప్లవవర్గం రాజధానియాత్ర

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ విప్లవవర్గం నకుటుంబ సపరివారంగా-అంటే కానవ నట్యులు, కాననమండలినట్యులు, నటిత అధ్యక్షులు, తదితర ముఖ్యులు – త్వరలో హైదరాబాదుకు పోబోతున్నారట. ఇంత మంది ఒకేసారి ఎందుకు పోతున్నారయ్యా అంటే చెప్పేవాడు కనుపించడంలేదు.

నెల్లూరుకు దూరంగాపోయి రాబోవు ఎనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనిరాజకీయ చర్చలు సాగించడం; వత్తకాలుపేను కోవడం; స్థానిక సమస్యలనుగూర్చి సమాలోచించుకోవడం; అవసరమైతే ఎక్కడి పెద్దలను కలసుకోవడం ఇత్యాది ఇంతా లంతా వారి అజండాలో వుంటాయేమో తెలియదు.

మొత్తానికి తిల్లా రాజకీయాలు, అమాటకొస్తే రాష్ట్రరాజకీయాలుకూడా, ఇంకరస వత్తర మట్టంలో పడతాయి.

—మా రా. వ.

——

జమీందారైతు

ఉగాది సంచిక

23-3-66 తేది

వెలువడుతుంది

1/4 డెమ్మి సైజులో

త్రివర్ణ ముఖపత్రము

చక్కని వ్యాసాలు

కథలు

పద్యాలు – గేయాలు

ఉగాది విరుదావళితో

ఆకర్షణీయంగా వుంటుంది

ప్రకటన దార్లకు

మంచి అవకాశం

– వివరాలకు –

జమీందారైతు

నెల్లూరు

ఫోన్ : 54

హరికథా కాలక్షేపము

పెండ్లిండ్లకు, దేవతా ఉత్సవములు వగైరాలకు నవరసభరితమైన హరికథా కాలక్షేపం కావాలంటే - తూర్పు గోదావరిజిల్లా వాస్తవ్యురాలు మధురగాయని - కథారత్న - భారతీగీతా కోకిల

శ్రీమతి సుగుణ భాగవతారిజిగారి

హరికథలనే యెన్నుకోండి.

మహాభారతం సీరియల్‌గా చెప్పబడును - విడికథలుకూడ చెప్పబడును.

— వివరములకు —

శ్రీమతి సుగుణ భాగవతారిణి.

నెం 4/226 రు ఉస్మానియా హెడ్‌పేట.

నెల్లూరు–2.

Ro. No. D-4 - 1793/66. D. 14-3-66.

జిల్లాపరిషత్తు - నెల్లూరు

పెండరు నోటీసు

1966—1967 సంవత్సరములో నెల్లూరు జిల్లాపరిషత్‌కు "శేక్ సంస్థ"వారిచే సరఫరాచేయబడు అహారపదార్థములు అనగా పాలపొడిపెట్టెలు, రవ్వబస్తాలు, అయిలుడబ్బాలు లారీలలో యీ క్రింది తెలియజేసిన విధముగ రవాణాజేయుటకు లారీకంపెనీలనుండి, లారీ యజమానులనుండి సీల్డు పెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే పిలువబడుచున్నది.

(1) నెల్లూరు రైల్వేగూడ్సుషెడ్‌నుండి జిల్లాపరిషత్ వారిచే నిర్ణయింపబడిన స్థానిక గోదవునుకు.

(2) నెల్లూరు జిల్లాపరిషత్‌వారిచే నిర్ణయింపబడిన గోదవునునుండి నెల్లూరుజిల్లాలోని 21 పంచాయతి సమితి ప్రాకుల ముఖ్యస్థానములకు.

మొదటి పెండరు - పెండరు కాలములో మేమారు యీ దిగువ అహారపదార్థములను రవాణాచేయవలసి వుండును.

(1) పాలపొడి 12,000 పెట్టెలు
(2) రవ్వబస్తాలు 21,000 బస్తాలు
(3) అయిలుడబ్బాలు 7500 డబ్బాలు

రెండవ పెండరు - పెండరుకాలములో మేమారు వ్యతి నెలా జిల్లాలోని, పంచాయతీ సమితుల ముఖ్య స్థావరములకు రవాణాచేయవలసి వుండును. ఒక్కొక్క పెండరుదారు యీ దిగువ మొత్తములను నెల్లూరు జిల్లాపరిషత్‌కు చెల్లించవలయును.

వరుస సం.	పని పేరు	పెండరు దాఖలు చేయునపుడు	పెండరు అంగీకరించిన తర్వాత
(1)	నెల్లూరు రైల్వేగూడ్సుషెడ్‌నుండి జిల్లా పరిషత్ వారిచే నిర్ణయింపబడిన స్థానికగోదవునుకు	రూ. 300/-	రూ. 1000/-
(2)	నెల్లూరుజిల్లాపరిషత్ వారిచే నిర్ణయింపబడిన స్థానిక గోదవునునుండి నెల్లూరుజిల్లాలోని పంచాయతీ సమితుల ముఖ్యస్థావరములకు	రూ. 1000/-	రూ. 2500/-

పెండరు ఫారములు - పెండరు కండిషన్లు కావలసినవారు మొదటి పెండరుకు రూ. 2/- లు, రెండవ పెండరుకు రూ. 5/- లు "నెల్లూరు జిల్లాపరిషత్" నుండి చెల్లించి పొందవచ్చును.

ఒక్కొక్క పెండరుతో దిగువ డాక్యుమెంట్లు ఒరిజినల్సు వంపవలయును.

(1) డివ్యూటీ తహసిల్దారు హోదాకు తక్కువగాని ఆఫీసరునుండి రు. 15,000/- లు అక్షరముల పదిహేనువేల రూపాయలకు సాల్వెన్సిసర్టిఫికేటు.

(2) జిల్లాపరిషత్ సెక్రటరీవారు కోరినప్పుడు 6 గంటల నోటీసుతో పెండరుదారుని, పూర్తి బాధ్యతలమీద రవాణావని ప్రారంభించుటకు ఒడంబడిక వ్రాసియివ్వవలెను.

(3) పెండరుదారు కలిగియున్న లారీ వివరములు వాటి కండిషన్ తెలియజేయు ఆర్. టి. ఓ. సర్టిఫికేటు.

పెండర్లు - పెండరు ఫారములలో నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరీ వారిపేర విడి విడి కవర్లలో వంపవలయును. కవరుమీద "కేర్ అహార పదార్థములు రైల్వేస్టేషనునుండి రవాణాచేయుటకు పెండరు" "శేక్ అహార పదార్థములు సమితుల ముఖ్యస్థావరములకు రవాణాచేయుటకు పెండరు" అని వ్రాసి రిజిస్టరుపోస్టు ద్వారాగాని, న్యాయముగాగాని 30-3-66 తేది పగలు 11 గంటల లోగా దిగువ సంతకముచేసిన వారికి చేరునట్లు వంపవలయును. తర్వాత వచ్చిన పెండర్లు నిరాకరించబడును. సకాలములో చేరిన పెండర్లు 30-3-66 తేది మధ్యాహ్నము 12-30 గంటలకు సెక్రటరీవారిచేగాని, వారిచే నిర్ణయింపబడిన వారిచేగాని తెరువబడును.

ఎట్టి కారణము తెలుపకుండనే ఏ పెండరుగాని, అన్ని పెండర్లుగాని అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని జిల్లాపరిషత్ సెక్రటరీవారికి సర్వహక్కులు గలవు.

—పి. కృష్ణారావు, బి. ఏ., బి. యల్.,
సెక్రటరీ - జిల్లాపరిషత్ - నెల్లూరు.

NELLORE MUNICIPALITY

TENDER NOTICE

Sealed tenders will be received for the work noted below in the prescribed forms at the Municipal Office up to 4-00 P. M. on 29—3—66 by the undersigned. Tenders received shall be opened at 4-15 P. M. on the same day in the presence of the tenderers present. Tender documents can be had on payment of Rs. 25/- for the work in the Municipal Treasury on or before 25-3-66 in the Municipal Engineer's Office. Tender deposit should be paid on or before 29—3—66 in the Municipal Treasury and the challan should be enclosed along with the tender. Intending tenderer should produce a solvency certificate of Rs. 1,00,000/- (one lakh) at the time of purchase of tender schedule.

Name of the work	Estimate Amount	Tender Deposit
1. Construction of 175 tenements under Kotamitta slum clearance scheme.	Rs. 3,60,500/-	Rs. 18,025/-

—S. M. Murtuza, Special Officer.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు ఫాల్గుణ బహుళ ద్వాదశి
శుక్రవారం 18-3-1966

పంజాబీ సుబా

పంజాబీసుబా వెంటనే ఏర్పరిస్తే ఏర్పరచండి, లేకుంటే నిలువునా చస్తానన్నాడు శ్రీ సంత్ ఫతేసింగ్. అఖిల భారత కాంగ్రెస్ సంఘం విదిశేక సుబా నిర్మాణానికి సుముఖతను ప్రకటిస్తూ తీర్మానించేనరికి, ఆనందం దీనిని సహించనని ఆరాచకాలను ప్రజ్వరిల్ల జేసింది. తాను అడిగితే ఇవ్వకుండా, తన విరోధి పెదరింపుకులొంగి సుబా దానం చేస్తున్నందుకు శ్రీ తారాసింగ్ ఆనందం వారి అగ్ని లో అజ్యం పోస్తున్నాడు. వలితం, పంజాబ్ రాజకీయ దానాన లంతో దహించుకొని పోతున్నదిగ; ఆ అగ్ని ఢిల్లీ నగరంపైకికూడా తన నాలుకలు చాచింది.

దేశవిభజనతో పంజాబుకూడా రెండు ముక్కలైంది. ఆసగంముక్క మరిరెండు ముక్కలుకావడం, దేశభద్రత దృష్ట్యా, ఎవ్వరికీ ఇష్టంలేదు. దేశశ్రేయస్సుతో చెప్పేమాట శిక్కు నాయకులకు హితవు కానప్పుడు, సుబా నిర్మాణానికి నమ్మతించడంతప్ప కాంగ్రెస్ నంస్థకాని, భారత ప్రభుత్వం కాని చేయదగిన దేముంది? అందుకే అలస్యంగానైనా కాంగ్రెస్‌నంస్థ చాల వివేకవంతమైన నిర్ణయాన్ని తీసుకున్నదని అన్ని పార్టీల వారు హర్షించారు. భారత ప్రభుత్వం కాంగ్రెస్ సంఘ సిఫారసును ఆమోదించినందుకు అందరూ సంతోషించారు. కాని ఒక్క అకాలీదళ్ మాత్రం దీనిని మత సమస్యగా వరిగణించింది. పంజాబులో చిచ్చు పెట్టింది.

పంజాబీసుబా నిర్మాణానికి కాంగ్రెస్ తీర్మానించడంచే, మత ప్రాతిపదికమీద దానిని చీల్చుటకుకాదు. భాషాప్రయుక్తంగా శిక్కులభాషకు అన్నిభాషలకు వలెనే ప్రత్యేకప్రతిపత్తి, గౌరవం, వ్యక్తిత్వము కల్పించుటయే కాంగ్రెస్‌వుద్దేశ్యం. పిలుంచే తగిన రక్షణలతో హిందీభాషా ప్రజలనుకూడా పంజాబులో వుంచడమే, అంటే, పంజాబురాష్ట్రవికల్పాన్ని కాపాడడమే కాంగ్రెస్ సంకల్పం. కాని అది సాధ్యంకానప్పుడు, హిందీభాషావాదులు తమకు ప్రత్యేకరాష్ట్రంకావాలని కోరినప్పుడు, దానికి కాంగ్రెస్‌కాని, భారత ప్రభుత్వంకాని అడ్డు చెప్పదు. ఇంత విశాలదృష్టితో, మత సామరస్యదృష్టితో కాంగ్రెస్ నిర్ణయంతీసుకుంటే; ఆనందం తిరుగా మరదిపోయిన మత కల్లోలాలను సృష్టించుటకు పూనుకోవడము విచారకరమైన విషయం.

పంజాబీసుబాకు వ్యతిరేకంగా ఆనందం ప్రారంభించిన వుద్యమం అమృతసర్, లూధియానా, జలంధర్ వగైరా అనేక పంజాబువట్టణాలను సంక్షుభితంచేసింది. ప్రజలు-పోలీస్‌మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగాయి, కాల్పులుసాగాయి, దహనాలు సంప్రాప్తమైనాయి, దోపిడీలు యధావిధిగా సంభవించాయి, కడకు శాంతి భద్రతలరక్షణకు సైన్యప్రవేయం తప్పనిపరిస్థితులు వీర్పడినాయి. పాని పట్లో ముగ్గురు కాంగ్రెస్‌వాదులను ఆనందం వుద్యమకార్యకర్తలు అగ్నికి ఆహుతిచేయడం జరిగింది. ఇంకోవైపు మత ప్రాతిపదికమీద పంజాబీసుబాను ఏర్పాటుచేయడంలేదనే అసంతృప్తి ఒకవైపు, వశేసింగ్ ఖ్యాతి పెరిగిందనే అసూయ ఇంకోవైపు దహించుకపోతూం డగా తారాసింగ్ వర్గం ఆనందీయులతో తలపడి, పరిస్థితిని విషమింపజేసింది. ప్రభుత్వం తారాసింగ్ ప్రభృతులను అరెస్టుచేయక తప్పలేదు. అది సముచితమైనచర్యకూడా.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెలువిచ్చినట్లు, రాబోవుఎన్నికలలో తమస్వార్థంకోసం ప్రతిపక్షాలు దేశశ్రేయస్సును, దేశశాంతిని బలిచేయడంతప్ప, లేకుంటే ఈ అల్లరులు, దౌర్జన్యాలు, హింసాచర్యలు వీటివల్ల? అహారకొరతకు అరాజకం పరిష్కారమార్గమా? ప్రభుత్వఅస్తిని నేలపాలుజేస్తే అన్నం దొరుకుతుందా? ఒక్క పశ్చిమ బెంగాలులో, రైల్వేఆస్తిమాత్రం కోటిరూపాయలు నష్టమైనదంటే, ఇక ఇతర ప్రభుత్వ - ప్రజల ఆస్తిపాస్తుల నష్టము మరెన్ని కోట్లు వుంటుందో వూహించండి. ప్రజలపేరుతో ఈ విధముగా రాజకీయవాదులు దేశానికిచేసే ద్రోహాన్ని సహించడం మందిదికాదు. ఎంత అప్రియమైనా, రాజకీయంగా తనకు ఎంత నష్టదాయకమైనా ప్రభుత్వాలు ఇలాంటి అరాచకకృత్యాలను నిర్దాక్షిణ్యంగా, వజ్రసంకల్పంతో ఎదుర్కొని, అణచకపోతే భవిష్యత్తు అంధకారమే కాగలదు. ప్రజలుకూడా కేవలం ఆవేశకర్తవ్యంతో, మూర్ఖత్వంతో, వెర్రి అగ్రహావేశాలతో ప్రతిపక్షాలచేతిలో కీలుబొమ్మలైతే, అది తమవినాశానికే హేతువవుతుందని గమనించడం అవసరం. ఇలాంటి అరాచకకృత్యాలవల్ల ప్రతిపక్షాలకుకాని, వారి నాయకులకుకాని కలిగే నష్టమేమీ లేదనేదికూడా గుర్తించడం మందిది.

పంజాబీ సుబా విర్పాటు సముచితమే. అన్ని భాషారాష్ట్రాలతోపాటు అదీ జరిగిపోయివుంటే ఈ గొడవకే అవకాశముండేదికాదు. పంజాబీసుబాతోపాటు, హిందీ ప్రాంతాలనుచేర్చి 'హరియానా' రాష్ట్రాన్నికూడా ఒకేసారి విర్పాటుచేయడం వుచితంగా వుంటుంది. తిరుగా దాన్నొక ప్రత్యేక సమస్యగా వాయకులు నిల్వనీయకోరని ఆశిస్తాము. అన్ని రాష్ట్రాలతోపాటు ప్రత్యేక రాష్ట్రాలు పొందని మహారాష్ట్ర, గుజరాతు ఆనాడు; పంజాబు ఈనాడు శ్రీమతి ఇందిరాగాంధీ అధ్వర్యంలోనే భాషా రాష్ట్రాలు కావడం విశేషం. వరిపాలనలో ఆమె వాస్తవిక దృష్టికి, కార్యవరణ కుశలతకు యిది తార్కాణం. అందుకు ఆమె అభినందనీయురాలు.

ఆనందం మరొకసారి తన మత దృక్పథాన్ని బహిరంగంగా చాటుకున్నది. అత్యంతో కాంగ్రెస్ ప్రధాన పార్టీగా మనుగడ సాగించవచ్చునని దాని వుద్దేశ్యంగా వుండవచ్చు. రాజకీయంగా ఆ దృక్పథం దానికిఉత్తరభారతంలోకొంత లాభదాయకంకావచ్చు; కాని దేశానికి, ప్రజలకు అంతకంటే అపకారం వేరొకటుండదు. ఆనందం ఇప్పటికైనా మత రాజకీయాలకు స్వస్తిచెప్పడం, పంజాబు వుద్యమం లాంటిది రేపెత్తించకుండడం దానికే మంచిది. దేశశ్రేయస్సు, ప్రజా సంక్షేమం తమ రాజకీయ స్వలాభం కంటే ముఖ్యమని, ప్రధానమని రాజకీయ పార్టీలు ఇప్పటికైనా గుర్తించకుంటే దేశానికాదు, మన ప్రజాస్వామ్యానికే తీవ్రప్రమాదం తప్పదు. రాజకీయపార్టీలు, రాజకీయ నాయకులు వివేకాన్ని, విజ్ఞతను కోల్పోకుండురుగాక యని ప్రార్థన.

ఈ హత్యాకాండ ఎందుకొరకు?

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులు చెలరేపిన విధ్వంసదాడుల 35 నిండు అమాయక ప్రాణాలను బలిగొన్నది. పంజాబులో ఆనందమంవారి సుబా వ్యతిరేకోద్యమం పదిమంది ప్రాణం తీసింది. ఇందులో 6 మంది పిల్లకపటం తెలియని విద్యార్థులు, ముక్కుపచ్చలారని పిల్లలట.

ఈహత్యాకాండ ఎందుకొరకు? ఎవరికొరకు? — ఆ తల్లిదండ్రుల కడుపులో చిచ్చుపెట్టడానికొరవ్వ? ప్రతిపక్షాలవారు తమ ఎలక్షన్ ఆగడాల్లకొరకు ప్రజలకు యింత ద్రోహంచేస్తున్నారో చూడండి!

విడవలూరు

జనార్ధనమహల్

పునఃప్రారంభము

క్రొత్త హంగులతో, నవీన ఆకర్షణలతో

విజయవారి మహత్తరచిత్రం

సత్యహరిశ్చంద్ర

ప్రదర్శనతో 17-3-66 నుండి
ప్రారంభింపబడినది

యన్. టి. రామారావు, ఎస్. వరలక్ష్మి, రేలంగి, గిరిజ,
రాజనాల నటించిన చిత్రం

వ్యవహార వన్నులకు అనుగుణంగా రేట్లు క్రిందివిధంగా మార్చబడినవి.

కుర్చీ: 0-90 పై, బెంచి: 0-50 పై, నేల: 0-30 పై.



★ లైబ్రెరీ అథారిటీ-మూడుతాలూకాలలో పోటీలేని ఎన్నికలు

★ గూడూరు ఎన్నిక-స్వతంత్రపార్టీ యుల ఆలోచనలు-అభిప్రాయాలు

★ హాస్టళ్ళవివాద దాడులు - ప్రతిదాడి

★ తోటపల్లిగూడూరు టెలిఫోన్ ఎక్ఛేంజి

లైబ్రెరీ ఎన్నికలు

కనిగిరితాలూకా లైబ్రెరీఎన్నిక 4 తేది జరిగింది. వెలిగండ్లనమితిఅధ్యక్షుడు శ్రీ వి. పిచ్చిరెడ్డి, నుమ్ముపాడ గ్రామ అధ్యక్షుడు శ్రీ పోకా రామయ్యగారలమధ్య పోటీజరిగి; పిచ్చిరెడ్డిగారికి 62, రామయ్యకు 16 ఓట్లువచ్చి; పిచ్చిరెడ్డిగారు ఎన్నుకోబడినారు. 104 మంది అధ్యక్షులకుగా 79 మంది మాత్రం హాజరయ్యారు. ఒకఓటు చెల్లలేదు.

రావూపుతాలూకా లైబ్రెరీ ప్రతినిధిగా పండ్లూరు ప్రెసిడెంటు శ్రీ ఎన్. వెంకట రత్నంనాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినాడు.

కందుకూరు తాలూకా లైబ్రెరీ ప్రతినిధిగా 14 తేది శ్రీ బత్తల సుందరరామరెడ్డిగారు పోటీలేకుండా ఎన్నికైనారు. సుందరరామరెడ్డిగారంటే తెలుసుకదా, ఉలవపాడు నమితి అనధికార అధ్యక్షుడు; కందుకూరు రాజకీయాల పాతకావు.

వెంకటగిరితాలూకా ప్రతినిధిగా కామరూరు ప్రెసిడెంటు, పట్టభద్రుడైన శ్రీ పి. ఆదినారాయణయ్య 11 తేది పేపోటీగా

—కొరవ 5 వ పేజీలో



దుగరాజపట్నంలో అధునాతనంగా నిర్మింపబడిన జిల్లాపరిషత్తు గెస్ట్‌హౌస్‌కు మంత్రి శ్రీ ఎన్. వెంకటరామానాయుడుగారు ప్రారంభోత్సవం జరిపినప్పటిచిత్రం



* హైస్కూళ్ళకు కాలేజికి ఎంత తేడా!

** నెల్లూరు డాక్యుమెంటరీ సినిమా పూర్తయిందట

ఈ సంవత్సరం వచ్చిన గూడూరు, విడవలూరు ప్రభుత్వకాలేజీలు పాపం కనీసమైన భవనవసతి లేకుండానే యీ సంవత్సరమంతా నానాయాతనలు పడ్డాయి. అధమపక్షం ఈ కొద్దిమందికి కుర్చీలు, బల్ల లైనా లేకుండానే ఎట్లనో యీతిబాధలతో ఈ సంవత్సరమంతా దొర్లిపోయింది. కొత్త విద్యాసంస్థల భవనవసతి అటుంది, పాత వాటి వసతికూడా అంతంత మాత్రంగానే వున్నట్లు గమనిస్తున్నాం. ఇవన్నీ తల్కొంటుంటే విద్యాసంస్థలకు వుండాల్సిన భవనవసతులపై కొన్ని ఆలోచనలు కలుగుతున్నాయి.

అమధ్య కావలికాలేజి ఆవ్యూర్ భారతి గూర్చి వొక లేఖరుడు వ్యాసం వ్రాస్తూ వొక మాటన్నాడు: "ఇటుకలు పేర్చి, సిమెంటువూసి, సొధాలు లేపినంతమాత్రానే సంస్థకుగాని వ్యక్తిత్వం చేకూరినట్లు గాదు. కట్టడాలంటే గాక మనుష్య హృదయాలలో దాని అస్థిమూలాల్ని అన్వేషించాలి." నిజమే భవనవసతి వున్నంత మాత్రంచేత అన్ని లక్షణాలూ యేర్పడి వస్తాయని అనుకోవడం యెట్లా?

కాని న్యూర్గీయ చర్చిల్ అన్నమాటకూడా వినండి: "We shape our buildings, thereafter they shape us" అని అన్నాడాయన. కట్టడాలను నిర్మించుకొని రూపొందించుకొంటాం మనం, ఆ తర్వాత అవి మనల్నే రూపొందిస్తాయి-

—కొరవ 6 వ పేజీలో

సుకర్ణునికి విమోచనం!

ఘనలోక్రొత్తప్రభుత్వాన్ని మనప్రభుత్వం గుర్తించకపోవడానికి కారణంలేదు!

ఇండోనిషియాలో సుకర్ణ ప్రభువుకు విమోచనం కలిగింది. ఆర్మీకి ఖైదీగావుండటానికి అయన అంగీకరించలేదు. అందువలన అధికారాన్నే అప్పగించివేశాడు.

పర్యవసానం: అంతర్యుద్ధం.

ఇది రాజేదెన్నటికి, తెల్లవారేదెన్నటికో?

కాక్కాలికంగామాత్రం ఇండోనిషియా కమ్యూనిస్టుపార్టీ నిషేధింపబడినది.

ఆర్మీవజ్రాన పాలించే జనరల్ సుహార్తో సుకర్ణుడు తొలగించిన రక్షణ మంత్రితో సంప్రదించి వ్యవహరిస్తున్నాడు. ఈవంక్రులందేలోవుగా ఆ రక్షణమంత్రిని వుపసర్వాధికారిగా నామమాత్రంగా అధ్యక్షుడుగా వున్న సుకర్ణుడే అంగీకరించవలసి వస్తుందేమో?

ఆర్మీ ఇక ఏం చేస్తుంది? తనలోని కమ్యూనిస్ట్-వక్షపాతంగల దళాలను తొలగించవలసి వుంటుంది. అల్పరులు అరిగితే ఎర్రటివారిపై అభిమానంగల దళాలు ఎర్రటి అందోళనావరులను ముట్టవు. ఎర్రటివారి విరోధులపై అభిమానంగల దళాలు అవిధులను ముట్టవు. ఇట్టిస్థితిలో ఎర్రటివారిని పూర్తిగా అణదివేయువరకు



అదట్టుండనీయండి. బర్మాలో ఏమైనది? ఏవేవో కథనములున్నవి. కాని ఒకటిమాత్రం నిజం. ఆర్మీ ప్రభుత్వంగల నెహ్రూ వంటి నియంత ఇండోనిషియాను దిండవలసిన అవసరమేమి?

అవల మన, కీర్యాసీమలలో పరిస్థితులను తలపించండి. మనదేశంలో ప్రతివక్షాలు మన పరిపాలనలోని గోరంత దోషాలను కొండంతగాచూపి, కాల్యాంగ ప్రతిష్ఠంభనను తేవడానికి తోడ్పడితే ఆపిమ్మట తామనుభవించగల స్వేచ్ఛ ఎటునంటిదో తమకే అనుభవమైతేగాని తెలియదు.

అంటే, పాలించే పక్షం దోషరహిత మని మాతాత్పర్యం. అది దోషభూయిష్ఠమే కాని అంతకంటె తక్కువ దోషాలు వుండగల ప్రత్యామ్నాయం కావలెగాని, ఎట్లయినా ఈ దోషభూయిష్ఠమైన పాలనను సాగించే పక్షపు అధికారాన్ని అంతమొం

—కొరవ 7 వ పేజీలో

లోక సంచారి

నంటే ఆర్మీ వారిపై అభిమానంగల దళాలను యావుమాపవలసివుంటుంది.

దానితో జనంలో ఎర్రటివారిపై ప్రీతిగలవారు మరింత రెచ్చిపోతారు. రహస్యంగా కుట్రలు సాగిస్తారు. అంతకులోనైన ఎర్రటిపార్టీ అవిధంగా బలవడి నంచరిస్తుంది.

లేదా, ఈ ఎర్రటిపార్టీని ఖండించి, ఇతరనాయకులు మరికొందరు బయలుదేరి క్రొత్తపార్టీని రష్యా ఆశీర్వాదంతో స్థాపించి కాన్ర డోపిరిపీల్చవచ్చును.

మొత్తాన చైనా విశ్వవమూర్తి ఈసీమలో అనుభవైకవేద్య మయినది. చైనా తర్వాత ఆసియాలో గొప్పదైన కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి పాక్షికంగా వచ్చిన తదుపరి తుత్తునియలైపోయింది.

సుకర్ణునికి అనుభవం నేర్పినపాఠాన్ని అయూబ్ ఖానుకుసైతం అనుభవమే నేర్పవలెనా? ఐనా పాకిస్తాన్‌లో అంతదూరం కథ సాగిరాలేదుగా?

• • •

సింహళంలోని పరిణామాలను బట్టి పార్లమెంటరీ విధానంలో తమ కధికారం చిక్కదని సోషలిస్ట్ లేక కమ్యూనిస్ట్ అతివాదులు అభిప్రాయపడుతున్నారా? అట్లయితే, అందుకు హేతువు?

రాజ్యాంగరీత్యా ఆటంకాలున్నవని సంకటమా? శేక ప్రజలు క్రమేపీ తమయందు తమ ప్రబోధమందు విశ్వసించే దశపోయిందని భయమా?

ఇట్టి భయంలేకుంటే సింహళం వంటి సీమలో అతివాములు 'కుట్ర' వన్ని, సైన్యంలో ప్రవేశించారన్న ఆరోపణవరకూ పరిస్థితి రావలసిన అగత్యమేమి?

• • •

పాపం... పాపం...

దేశద్రిమ్మరి

సుబా దానం-


ఒక ప్రతిపక్షరాజ్య పతనానికి రెండు ప్రత్యేకరాష్ట్రాల నిర్మాణానికి నెహ్రూబిడ్డ కారకురాలైంది!

బెంగాళంలో అంత అల్లరికి కారణం? పశ్చిమ బంగాళ వృత్తాంతలేఖలో ఇండియా ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్స్ విలేఖరి కథనం ప్రకారం అక్కడి పరిస్థితిలో కొన్ని అంశములిట్టివి: 1) బియ్యం కొన్ని తావులలో కిలో ఒక రూపాయకు దొరికింది 2) మరికొన్నింట ధర రెండున్నర రూపాయలయింది. 3) పెద్ద రైతులు వ్యాపారస్థులతో కలిసిపోయి ధాన్యపు నిల్వలు చేసిపేశారు. 4) సేకరణ లక్ష్యం ఇరవైరెండున్నర లక్షల టన్నులైతే అరున్నరలక్షల టన్ను లే ప్రాప్తించినవి. 5) ఇందుకై జిల్లాఅధికారులను ముఖ్యమంత్రి గట్టిగా బహిరంగంగా మందలించినాడు.

రాష్ట్రాలన్నిటిలోకి పశ్చిమ బంగాళం కాన్ర ముందుగానే జాగ్రత్తపడి ఆహారం విషయంలో చర్యలు తీసుకున్నట్లు విన్నాం.

—కొరవ 7 వ పేజీలో

రేడియో స్కీము



మెంబర్షు చేరుటకు గడువుతేది 31-3-66.

మొదటినెల 'డ్రా' 15-4-66.

నెలకు రూ. 20/- చొ॥ 16 వాయిదాలు ప్రతినెల 'డ్రా'జరుగును

Grundig. U. M. S. Electro, Sirco (A. C.)

రేడియోలు. ట్రాన్సిస్టర్ రేడియోలు పొందవచ్చును.

పూర్తి వివరములకు:-

శ్రీ వెంకటేశ్వర రేడియో ఎలక్ట్రికల్స్

ట్రంకురోడ్డు (కొన్నలగర్తవారిపేట) నెల్లూరు.

నెల్లూరు వార్తలు

దివ్యదృష్టి

కలెక్టరు శ్రీ శ్రావణకుమార్‌కు బదలీ వుత్తరువువచ్చింది. వారు ఏప్రిల్ నెలాఖరు వరకు ఇక్కడే వుండవచ్చు. వారిస్థానంలో శ్రీ ఎం. కె. మురళీధరరావు నియమింప బడివారు.

• • •

అల్లూరు పంచాయతీ 15 వ నియోజక వర్గానికి జరిగిన వుపఎన్నికలో శ్రీ అబ్బయ్యరెడ్డి వర్గీయుడు – అంటే అల్లం పాటి సీతారామరెడ్డి పక్షీయుడైన శ్రీ నర్వేపల్లి రామలింగయ్య 50 ఓట్ల తేడాతో ఎన్నుకోబడినాడట.

ఈసీటు పూర్వం అబ్బయ్యరెడ్డి వర్గీయులదే. అందువల్ల అదెయ్య వర్గానికిపోయింది కాని, అబ్బయ్యరెడ్డి వర్గానికి అదనంగా వచ్చిందికాని విడిలేదు.

• • •

బిట్రగుంట పోస్టాఫీసుకు చెందిన బ్యాగులను కోసేసి 3 వేలరూపాయలు తస్కరించి, వారు చిత్రగించడం జరిగిందట. అతను ఆ పోస్టుమాస్టరు నియమించుకున్న వ్యక్తేనట. కేసు పోలిస్ దర్యాప్తులో వున్నదట. ప్రభుత్వధనమంటే ఎంత నిర్భయమైపోయిందండీ!

• • •

వి. ఆర్. కాలేజి పి. యు. సి. విద్యార్థి, 19 పిండ్ల యువకుడు చల్లారమణారెడ్డి13 తేది ఎండ్‌ఓఫ్‌తాగిలక్ష్మహత్యచేసుకొన్నాడట. ఇతను కలువాయివాసి శ్రీ చల్లా వెంకటరెడ్డి కుమారుడట. ఆరోజు కాలేజి మూయబడింది.

• • •

దువ్వూరు కరణం శ్రీ కె.ఎన్. కృష్ణయ్య 14 తేది నెల్లూరుకు వచ్చివుండి, ట్రంకు కోడ్డం పోస్టాఫీసులో ఒకకార్డువేసి వస్తూ గుండె ఆగిపోయి హఠాత్తుగా మరణించాడు. అతని వయస్సు 55 సంవత్సరాలు.

• • •

పీటిమట్టం–

నెల్లూరు అనకట్టక్రింద	4.2 అ.
సంగం అనకట్టవద్ద నీళ్లేలేవు.	
కనిగిరి రిజర్వాయరు	19.15 అ.
వెల్లూరు చెరువు	14.90 అ.

రెండవకారుకు

(మొదటి పేజీతరువాయి)

మంత్రిని కలసుకున్నవుడు, ముఖ్యమంత్రి ముందు పి. సి. ని ఫోజు చేశారని; పి. డబ్ల్యు. డి. అధికారుల నిక్షేపమన్నవనిచెప్పి, ముఖ్యమంత్రి అనుమతి యిస్తే తనకేమీ అభ్యంతరంలేదని పి. సి. జవాబుచెప్పాడని తెలిసింది. అదే రైతులు తనను కలసుకున్నవును, పి. డబ్ల్యు. డి. మంత్రిగావున్న కానే చేయకూడదా? కనిగిరి రిజర్వాయరు రెండవకారు రైతుల సమావేశం జరిగినపుడు కలెక్టరుగారి పి. ఏ., ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరులు ఈ అదనపు పారుకు అనుమతించగలమని ప్రకటించారట. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు అనుమతి ఇవ్వవచ్చునని కలెక్టరుకు వ్రాశారటకూడా. కాని అదే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తర్వాత వ్యతిరేకంగా వ్రాశారట. ఈ మార్పుకు కారణమేమి?

ఏ మైనా ఈ రెండవకారు విషయం పూర్తిగా రాజకీయాలలో పడిపోయింది. రాజకీయంగానే పరిష్కారమైంది.

• • •

కురుగొండ పంచాయతీ అధ్యక్షుడు, గ్రామ స్వర్ణకారుల సహాయ సంఘ ధ్వారకుడైన శ్రీ వంగూరు సుందరరామరెడ్డి రూ 9, 200 లను చెక్కు ను రూ 29,200 లుగా మార్చి సెంట్రల్ బ్యాంకును బురిడీ కొట్టించిన విషయం పాఠకులకు తెలును.

అదనంగా డ్రా చేసిన 20 వేల రూపాయలలోకి ఈవారంలో డ్రావ్వుద్వారా 14 వేల రూపాయలు జమకట్టాడట. కొరవ 6 వేలుకూడా ఎట్లనో కట్టించివేస్తే పెద్ద పెడద తీరుతుందని అన్ని వైపులనుండి ప్రయత్నం జరుగుతున్నట్లున్నది. కాని, అపనిమాత్రం ఇంతవరకు సానుకూలం కాలేదు.

గూడూరు ఐ. డి. ఓ. శ్రీ అల్ఫ్రెడ్ సరదు సుందరరామరెడ్డి గారి మీద గూడూరు పోలిస్ కు 11 తేది రిపోర్టు చేయడం జరిగిందనీ; కురుగొండ, కడివేడు గ్రామాలలోకూడా వెతికారనీ; 17 తేదికూడా కురుగొండకు పోయివచ్చారనీ, కాని అతను అంతులేదని తెలుస్తున్నది. పోలిస్‌తోపాటు ఐ. డి. ఓ. గారుకూడా రెండుసార్లు కురుగొండకు పోయివచ్చారట.

ఇక బ్యాంకు నాలుగుగోడల మధ్య పీముజరుగుతున్నదో తెలియదు.

ఇదిట్టావుంటే, ఈ కురుకొండ స్వర్ణకారుల సంఘానికి సంబంధించి తెలిసిన వృత్తాంతం విచిత్రంగా, ఆశ్చర్యజనకంగా వున్నది. ఈసంఘంలో సుందరరామరెడ్డి గారితోచేర్చి 12 మంది సభ్యులు. ఇందులో ఐదుగురువని చేసేవారువున్నారు, వ్యవసాయం వృత్తిలో వున్నవారూ వున్నారు, మైనర్లూవున్నారు, గ్రామంవదలి వెళ్లిన వారూవున్నారు. ఇంకావిచిత్రమైనవిషయం హరిజనులో–క్రిశ్చయన్లో ఏమో కాని, వారూవున్నారు. కె చేవనహాయం అనే అయనకూడా అందులో వున్నాడుకాబట్టి అయనపేరు చివర 'బత్తుడు' అనివున్నది కాబట్టి అయనా స్వర్ణకారుడే! ఈయనకే కాదు, ఒక్క సుందరరామరెడ్డికి తప్ప తక్కిన వదకొండుమందికి 'ఆచారి'అనో, 'బత్తుడు' అనో పేరు చివరవుంది. వీరిలో నిజంగా ఎంతమంది బంగారు పనివారో అదేవునికి తెలియాలి; విచారణజేసి, అసోసియేషన్ ముద్రవేసిన సహకార, పారిశ్రామిక శాఖాధికార్లకు తెలియాలి!



శ్రీ రాయవరపు శంకరయ్యగారి కృషితో, వైశ్యదాతల సహాయ సహకారాలతో నెల్లూరు శిఖరంవారిచిలిలో 70 వేల వ్యయంతో నిర్మించబడిన ఆర్యవైశ్య కళ్యాణ నిలయానికి, మద్రాసు చాన్సలర్ శ్రీ నాదెళ్ల సంజీవ శ్రేష్ఠి 11 తేది ప్రవేశోత్సవం జరిపిన సందర్భపు చిత్రం: ఎడమనుండి: చలువాది శ్రీరాములు, రాయవరపు శంకరయ్య, పేరూరు లక్ష్మణగుప్త, పెనుబోలు సుబ్బయ్య, పైడా సుబ్బరామయ్య, నాటి సదాధ్యక్షులు సి. వి. గుప్త, ప్రారంభకులు సంజీవ శ్రేష్ఠిగారలు. ఈ సందర్భంలో శ్రీ నవులూరు మాలకొండయ్య ప్రశంసా పద్యాలనుండి ఒకటి: "బ్రాహ్మణ ప్రియుండు పాలకవర్గాధి నేత, వైశ్యవంశ శీతకానుఁ డూనినాఁడు కార్యముజ్జ్వల ప్రభవెల్గె రాయవరపు శంకరయ్య శ్రేష్ఠి".

—ఫోటో : ఎతిరాజ్

కీ. శే. కళ్యాణరావు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య సానుభూతి

శ్రీ కడికనేని కళ్యాణరావుగారు 1929 జమీ్ందారైతు వుద్యమం వల్ల కించిత్తు అయినా లాభపడక నిర్వ్యాజము ఒక్క మహదాశయము కొరకు కోల్పోయిన శ్రీ పెట్లూరి గోవింద రెడ్డిగారి వంటి శ్రేణికి చెందిన నాయకులు. 1921 నుండి అయన అయన తమ్ముడు కీ. శే. వెంకటరమణారావు గారు స్వతంత్రోద్యమంలో చూపిన సాహసము, దేశభక్తి వెంకటగిరి రైతు ఉద్యమానికి ప్రాణప్రదముగా నుండినవి. ఈ సోదరులు యిరువురు వర్ధభాధలు మరే రైతు అనుభవించలేదు. రైతు స్వతంత్రోద్యమానికి అందురార్పణ జరిగింది వీరి యింటి ప్రాంగణములోనే. నిష్కళంక దేశభక్తులలో వెల్లి అనాటి నెల్లూరుజిల్లాలో పొంగిపొరలిన స్వరాజ్యోద్యమమునుండి వీరి కుటుంబానికి సంబంధించని ప్రమేయమేలేదు. మద్యనిషేధ్యకరణవెంకటగిరిలో పూర్తివలాన్ని పొందినది.

"కర్షం ఒకరిది, ఫలితము మరొకరిది" అన్న సామెత వీరికుటుంబమువట్ల పూర్తిగా సార్థకమైనది. జమీ్దార్లను తీసివేయగానే దిన్నరైతులు ప్రతికిరైతు వద్దారు అనే నంశ్వపై ప్రజలకు కలిగిందో శేదో చెప్పలేముగాని దినదినానికి వుట్టగొడుగులవలె ఊరూర పుటమరించే పిల్ల జమిందార్ల చూచినవుడువిస్మయము, వికారము వేదన కలుగకపోవు. జమీ్దారు అనేపదానికి అర్థము భూమిస్వంతదారు అనేకదా! దిగత వైచిత్యములు తెల్ల బోపిల మానవులలో మటుకు లేకపోయినవా?

శ్రీ కళ్యాణరావుగారి అకాలమరణానికి నా సంతాపాన్ని తెలుపుకొనుచున్నాను.

సింహపురి
వాణిజ్య మండలి

రైస్‌గ్రేడింగు చేయుటకు రిజైడ్రు అగ్రికల్చరల్ డెమాన్‌స్టేటర్ కావలెను.

Apply to:
Simhapuri Vanidya Mandali,
Stonehouse pet,
NELLORE-2.

గుంటూరు డిll ముll కోర్టులో

O.S 321 of 64. E.P. 526 of 65.

ధనేరుల కిష్టయ్య —వాది.
షేకు మస్తాన్‌బీబి —ప్రతివాది.

షెడ్యూలు:-

గుంటూరు డిll కాడికొండ నము డిllలో చేరిన కాడికొండ గ్రామంలోని ప్రతివాది కాలాకు వస్తుదార్లీగా వుండబడి వేలము కావలసిన కాకట్టుఆస్తికి హద్దులు:- [తూ] తెరువీధుల దుర్గం వగైరాల స్థలము హద్దు గ. 6 లు [ద] లంకోవ నరసింహారావు స్థలం గ. 15½ లు [వ] దిన కాశింసాహెబు స్థలం గ. 6 లు [ఉ] కాడికొండ కాపులు స్థలం గ. 15½ లు. ఈ మధ్యనున్న 91½ చదరపు గజములు స్థల మున్నూ, సరదు స్థలంలో కట్టబడి వున్న అరుగరుల కాకాయిల్లున్నూ, దానికి వడమరవైపు వేశియున్న పెంకుటి వసారాతో సహా. వాది కిమ్మతు రూ. 1000/- లు, కోర్టువారికిమ్మతు రూ. 1500/- లు.

షరా:- 27-4-66 తేదిన వులగం గోపిరెడ్డి పేర వ్యతివాది రూ. 300/- లకు వ్రాయించి యిచ్చిన వ్యతమ కాకట్టు కాకీ తిరిపోయినది.

—వేలంవాయిదా 28-3-66 తేది.

—ములకలూరి వెంకటనరసింహం,
వాది అడ్వకేటు - గుంటూరు.

జమీ్ందారైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00

అంతకు తక్కువ కాంపివకు పంపబడదు.

నెల్లూరు విజయమహల్‌లో

నేడే చూడండి

★★★ వక్ర ★★★

పూర్తి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం

అద్భుతమైనకథ–అసాధారణమైన గమనం–
ఆనందడోలికలలో వూగించే సంగీతం

సునీల్‌దత్ – సాధన – రాజకుమార్ – శశికపూర్ –
షర్మిలా టాగూర్ నటించారు.

వ్యవసాయం - వర్తకం - చేతిపనులు

అద్భుతమైన ఎగ్జిబిషన్

త్వరలో ప్రారంభం - నెల్లూరు జిల్లాకోర్టుఎదుట

ప్రచురణచేయువారు.. బ్రెదర్స్. కో-ఆపరేటివ్ సొసైటి.

("గవర్నమెంటుస్టాల్"వారు కూడా ఇందులో పాల్గొనుచున్నారు)

కంటికిన్ని - మనస్సునకున్ను తృప్తితలెందు అతిఅద్భుతమైన విందు. అనగా, ఎన్నడు మీరు చూడని నూతనమైన (ఎగ్జిబిషన్) కాక్షన రాట్నం, గొడుగురాట్నం - నముద్రవిమానం అడుట - రైలు బండి - మృతినొందు నుయ్యి (బావి) - మర్మమనిషి - మాయకాలం - బంతులకాల - ఆశ్చర్య పిల్ల - నాగస్త్రీ - జల స్త్రీ - ఓరియంటల్ నటనం - వ్యతిరోజు విశాలమైన మైదానం స్టేజీలో "సినిమాస్టార్" ప్రఖ్యాతి గాంచిన నటికుల - నాటకం - నటనం. ఇంకా మరికొన్ని విధమైన చూపులు చేస్తుయున్నాము.

గమనిక:- మీ యొక్క స్టాల్ బుక్ చేసుకొనుటకున్ను, తతిమ్మ వివరములకు నేరుగా వచ్చి సంప్రతించవలెను. క్యాండిల్ - సైకిల్‌స్టాండు, వట్టినీటి అన్నిటికి వచ్చి యేర్పాటు చేసుకోవచ్చును.

ఆర్గనైజర్:- యం. గోవిందస్వామి,
జిల్లాకోర్టు ఎదుట – నెల్లూరు.

కావలెను:- టిక్కెట్టు కలెక్టర్లు – బుకింగ్ క్లార్క్‌లు,
(స్త్రీలు–పురుషులు) ఫరావతు రూ. 200/-

టెన్నిస్ పోటీలు

—ఒక సమీక్ష

అభివృద్ధి అనందానికి దివ్వెం; మరి అటులపోటీలు అటగాళ్ల ఆనక్తికి, వైశ్యానికి దివ్వెలం. టెన్నిస్ అటకు నంబంధించి యిటీవల నెల్లూర్లో చక్కనిప్రేమాభిరుచులే వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులో జిల్లా టెన్నిస్ టోర్నమెంట్స్ కమిటీ అంటూ వొకటి అవతరించి వొక నంవత్సరం పూర్తయింది. ఈ అల్పవ్యవధిలోనే అనల్పమైన కార్యాలనే చేసింది, నెల్లూరు క్రీడారంగంలో కలకలాన్ని కల్గించింది. ర్యాకెట్ చట్టకపోయినా, ర్యాకెట్ పట్టే వాళ్లనంతా రప్పించేటట్లు చేస్తున్నాడు కమిటీ కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డి. నరే యిక పాతటెన్నిస్ క్రీడాకారులైన శ్రీయుతులు కాటూరావు, మదన అన్న నన్నాహాలను నమకూర్చి పెడ్తున్నారు. వీటన్నిటికి తోడు కలెక్టరుగారు, ఎస్. పి. శరణ్యాగారలుకూడా ఎనలేని వుత్సాహాన్ని ప్రదర్శించి, తమ నహాయ నమకారాలను దండిగా ప్రదర్శిస్తూవచ్చారు.

అమధ్య 'రాయలసీమ' టెన్నిస్‌పోటీలు జరిపారు; అంధ్రవ్యదేశ్ టెన్నిస్ నంస్థకు అఫిలియేషన్‌కూడా నంపాదించి, మొన్న 7 తేదినుండి 13 తేదిదాక అంధ్రా టెన్నిస్ పోటీలు మొదటిసారిగా జరిపించారు. అనుకొన్న అటగాళ్లందరూ రాకపోయినా ప్రముఖులైన అంధ్రస్టేట్ థర్డ్ గోపాలరావు, జూనియర్ చాంపియన్ టి. నత్యనారాయణరావు, మోహన్‌రాజ్, హర్షవర్ధనరావు, వెంకటచలం, రమణరావు మొదలైన పెద్దవాళ్లే పాల్గొన్నారు, స్థానికంగా అనక్తిని రేకెత్తించారు. సింగల్స్ ఫైనల్స్ విన్నర్ గోపాలరావు, రన్నర్ నత్యనారాయణరావు; డబుల్స్ విన్నర్స్ గోపాలరావు–హర్షవర్ధనరావు గారలు; రన్నర్స్ నత్యనారాయణరావు–మోహన్‌రాజ్‌గారలు.

టోర్నమెంట్స్‌లో వశాకస్థాయినందుకున్న రౌండ్స్ సింగిల్స్ సెమిఫైనల్స్‌లో వెంకటచలం, నత్యనారాయణరావుల మధ్యను, డబుల్స్‌ఫైనల్స్‌లో గోపాలరావు, హర్షవర్ధనరావు–నత్యనారాయణరావు, మోహన్‌రాజ్‌లమధ్య జరిగాయి. వీస్మామి మన్యుల నమరంభంటి పైసింగిల్సులో చలం వోడిపోయినా అద్యంతం కోర్టుపైన అమేయమైన అతివత్యాన్ని ప్రదర్శించాడు. అసాధారణమైన వట్టుదల, శక్తి, తానెక్కువ శ్రమపడకుండా ప్రత్యర్థిని కోర్టంతా పరుగెత్తించే నమర్థత చలంగారిఆటలోని అణిముత్యాలు. పోతే, డ్యాబ్‌ల్స్‌లో బంతిని అందుకోవడంలోగాని, వుష్‌లో గాని నత్యనారాయణచూపిన పొందు కృష్ణన్‌ను స్మరణకు తెచ్చింది. ఈ 18 యేళ్ల మానూగుమీసాల కుర్రవాని పోవర్ హెడ్‌కు తిరుగులేదు.

డబుల్ ఫైనల్స్‌లో అట మొదటి సెట్టులోనే క్లయిమాక్సు చేరుకుంది. 1-5 గేములనుండి 9-7 గేములతో నత్యనారాయణ, మోహన్‌రాజ్‌లు గెల్చుకున్న యీ సెట్టు అద్భుతమనిపించి కుర్రవాళ్ళు 'సెబాష్'అనిపించుకున్నారు. కాని అంధ్ర చాంపియన్స్ తర్వాత వరుసగా మూడు సెట్లూలాగేసి ట్రోఫీని దక్కించుకున్నారు. వేగంగా బంతిని ఎదుర్కొవడం, దాదాపు నెట్టును తాకుతూ పోయేట్లు వాలీలో బంతిని కొట్టడంలో మోహన్‌రాజ్ ప్రత్యేకతకాసించింది. టాప్‌స్పిన్, డౌన్‌దిలైన్ డ్రైవ్స్‌లో హర్షవర్ధన్‌రావు నేర్పరి. అయనరిస్ట్ పొక యంత్రం వంటిది. బంతిని ఎటు విసురుతుందో పిచ్‌వడేవరకు అర్థంకాదు. రైల్వేస్ ప్లేయర్ రమణరావునర్వీస్ రైవల్ షాట్. చూడ ముద్దైన క్రాస్ డ్యాబ్ హ్యాండ్ డ్రైవ్‌కుతోడు కోర్టులో మంది కదలికవుంటే మరెంతకాగుల్లో అని పించింది.

ఇక స్థానికుల అటస్థాయికూడా కొంత మెరుగనిపించింది. ముఖ్యంగా రెడ్డిభవన్ కృష్ణారెడ్డిలో అభివృద్ధికివచ్చే మాచనలున్నాయని ఎక్స్‌పర్ట్‌భావం. బి. ఆర్. కాలేజి టీములోకూడా రాధాకృష్ణ, వెంకట బ్రాయిరెడ్డి కాంపినేషన్ క్వార్టరు ఫైనల్స్ దాక వచ్చింది. స్థానికులు చాలమంది వుట్‌ప్లాట్ చాలా ప్రమాదమని గ్రహించడం మంచిది. ముఖ్యంగా భవిష్యత్తువున్న మంజు కృష్ణారెడ్డి, రెడ్డిభవన్‌కృష్ణారెడ్డిగారలు జాగ్రత్తవడాలి. నూడూరు శంకరరెడ్డి మనవాళ్లలో చాలాబాగాఅడారు.

గోపాలరావు అటలో వలానిది ప్రత్యేకం అనేదానికన్నా, అయన అటే వొక ప్రత్యేకత అనడం నబబేమొ. అయనకు తెలియని స్ట్రోకులేదు. వారితో అడేటప్పుడు ప్రత్యర్థికి మా మూ లు గా డిపెన్సేగాని అపెన్స్‌లేదు. నర్వీనుచేసి, శరవేగంతో ముందుకువచ్చి రిటున్నువచ్చిన బంతిని నెట్టుకు అతినమీపంలో ప్లేస్ చేయడం ఎంతో పొంపుగా వుండింది. వారిదీమా, హుందాతనం ప్రత్యేకం.

అబరుగా వొక కొరత. ఎన్నిచెప్పినా టౌనుకు రెండుమైళ్ల దూరంలోవుండే అపీనర్సు క్లబ్బులోనేనా, దగ్గర లో వుండే కోర్టులో జరిపించకూడదా? అంటే,మెక్లిన్స్ క్లబ్‌వారు తగినవిధంగా నహకరించలేదని విన్నాము విన్నిస్తారు. ఎన్నివిన్నిస్తేమేం? కావల్సిందిటౌనుమధ్యలోఅయితే అందరూ వచ్చిచూడడమేగదా కావల్సింది. ఇకమీద ప్రైనా యీ గొడవ వుండదని ఆశిద్దాం.

—మా. క్రీ. వి.

——



(3 వ పేజీ కొరవ)

ఎన్నుకోబడినాడు. 57 మంది ప్రెసిడెంట్లకుగా 35 మందికాబోలు వచ్చారు. వెంకట స్వామిరెడ్డి వర్గంవారు పోటీకి దిగలేదు కాని, నమావేశానికిమాత్రం హాజరుకాలేదు. రామవరెడ్డిగారికి కాన్త పోటీజేయాలని వుర వుర మన్నట్లుంది కాని, అయనా అవనికి వూనుకోలేకపోయాడు. మొత్తానికి యిది రాజాగారి విజయమే. దీన్ని ఇంకోరకంగా కూడాఅందాం– రాజాగారు–వెంకటస్వామి రెడ్డి వర్గాల నమైక్యతా వాతావరణానికి ఇది నాంది ప్రస్తావన అనవచ్చు.

ఇక కోవూరు, అత్మకూరు తాలూకా ఎన్నికలు ప్రీపెల్ 6 తేది, సూళ్లూరుపేట 8 తేది, పొదిలి 11 తేది, ఉదయగిరి 13 తేది, కావలి 15 తేది, దర్శి 18 తేది జరుగనున్నవి.

పి వర్గానికి ఎక్కడ ఎక్కువ బలం వుంటుందో అక్కడంతా పోటీలు లేకుండా పోతున్నవని ఒకరంటారు. కాని ఇంకోరకంగా ఎందుకనగూడదు అని మరొకరు వ్యాఖ్యానిస్తారు. ఈ వ్యాఖ్యాతి సిద్ధాంతమేమిలేదు; ఏ అభ్యర్థి అయితే తర్వాతైనా లొంగకపోడనే ఆశ ఎక్కడుంటుందో, అక్కడ పోటీ నివారణవుతున్నదేమోనని అతని అభిప్రాయం. కేవలం బలాబలాలమీద పోటీ అధారపడితే, గూడూరులో పోటీ జరగవలసిందికాదని అతనివాదం. ఇతనివాదం ఎంత క్రోసి చేయదగింది కాదేమోననిపిస్తుంది.

' ' '

జరగబోయే వాటిలో కోవూరుకు పోటీ వుండక పోవచ్చునంటున్నారు. ఇప్పుడు రంగంలోదిగి, ఒక ధాండు ప్రచారంకూడా పూర్తి చేసుకున్నఅభ్యర్థి పెనుంట్ల నర్వంట్ శ్రీ దింతలవల్లి వెంకటకృష్ణారెడ్డి. ఉభయ వర్గాల ఆశీర్వాదము కృష్ణారెడ్డికి లభించవచ్చునేమో.

నూళ్లూరుపేటలో రామకృష్ణారెడ్డిఅభ్యర్థి, పేరారెడ్డి అభ్యర్థేకాకుండా మూడవఅభ్యర్థి కూడా ఇంకొకరు వుండవచ్చునంటారు. ఇది పేరారెడ్డిగారి ఓట్లను చీలదీయడానికో, లేక మరిదేనికో తెలియదు. మూడోఅభ్యర్థి ప్రస్తావనమాత్రం గూడూరు స్వతంత్ర పార్టీ వర్గాలలో వినిపిస్తున్నది. తీవ్రమైన పోటీ– ప్రయత్నం– వుండబోయే వాటిలో సూళ్లూరుపేట ఒకటి ఇక్కడ తమ విజయం ఖాయమని కాంగ్రెస్ విప్లవవర్గం అంటున్నది.

ఉదయగిరి, కావలి ఎన్నికలుకూడా కాన్త వేడిగానే వుండబోతాయి. పొదిలి, దర్శి పోటీవుండకపోవచ్చు; వున్నా అది అంత లెక్కలోనిది కాకపోవచ్చు.

గూడూరు లైబ్రరీ ఎన్నికనుగూర్చి మా విలేఖరి కథనాన్ని ఒక స్వతంత్రపార్టీనాయకుడు అక్షేపించారు. అయనకు అక్షేపణగా తోచినమాట ఇది— "అనంవారు ఎదుర్కొన్న తొలి పరాజయం అనడానికి నందేహమేముంది?"— ఇదీ వారి అక్షేపణాంశం. ఆ ఎన్నికలో అనంవారి ప్రవక్తి లేదు; వారివంటూ గూడూరు ప్రాంతంలో ప్రత్యేకంగా ఓట్లులేవు; సి.సి.ఆర్. గోపాలరెడ్డి వారి అభ్యర్థిదు—ఇది వారి వాదం. ఇరవై ఇరవైఐదు ఓట్లు తమవని, కొన్ని సి. సి. ఆర్. గోపాలరెడ్డివని, మిగిలినది తాము క్రొత్తగా నంపాదించుకున్నవని వారి అభిప్రాయం. ఒక్కమాటలో చెప్పాలంటే సి.సి.ఆర్. గోపాలరెడ్డి అనంవారి అభ్యర్థికాదు, తమఅభ్యర్థిఅని గూడూరు స్వతంత్ర పార్టీవారి నమ్మకం. ఇక దీన్నిగూర్చి మా వ్యాఖ్య చేయిలేదు.

అయితే ఒక్కవిషయం చెప్పకతవ్వదు. గూడూరు ఎన్నికలో తాముబలపరచిన అభ్యర్థికి 33 ఓట్లురావడం తమ బలాధిక్య తకు దివ్వెమని అక్కడి స్వతంత్రపార్టీ వారు భావించినా; బయటవారుమాత్రం అవిధంగా తలచడంలేదు. సి.సి.ఆర్.తో మా ట్లా డ డం తటస్థించినప్పుడుకూడా, స్వతంత్రపార్టీవారు వెలిబుచ్చిన భావాలు వారిమాటల్లో మాకు ద్యోతకం కాలేదు. ఇంకోవిషయం చెప్పనుమరదాము: తమకు స్థానికంగా చంద్రశేఖరరెడ్డి వ్యతిరేకుడని, అందువల్ల తమపోరాటం చంద్రశేఖరరెడ్డి తోనేనని గూడూరు స్వతంత్రపార్టీయు లంటారు. లైబ్రరీఎన్నికలో వారివైఖరిఅదే. వివిధప్రదేశాలలో, వివిధవ్యక్తులకు నందించి స్వతంత్రపార్టీయుల–ముఖ్యంగా నాయకులనుకునేవారి–పోరడలు విచిత్రంగానేవున్నాయి! మొత్తానికి రేపు జనరల్ ఎన్నికలనాటికి గూడూరు రాజకీయాలు గమ్మత్తుగా వుండబోతాయి.

హాస్టళ్లమీద దాడులు

జిల్లా కాంగ్రెస్ విప్లవ రాజకీయాలలో ఇదొక విశిష్టాంశం! ఏదోపావం, పిల్లకాయలమీద ఆధారపడి సేవాస్వార్థాలు జాగ్రత్తగా చూసుకొంటూ గుట్టుగా కాలక్షేపంచేస్తున్నవారి ప్రతుకులు బయటపెడుతున్నారు ఈ జిల్లాపరిషత్తువారు. హాస్టళ్ల మీద ప్రారంభమైన ఈదాడికి ప్రప్రథమంలో అత్మకూరుతాలూకా నరియైంది. అవునుమరి, న్యయంగా కాగ రహస్యాలు తెలిసిన ప్రదేశం అది. అందువల్లనే అక్కడే ప్రారంభమైంది. జిల్లాపరిషత్తు రంజేమేమేమితక్కువ అనికాబోలు, అత్మకూరు నమితివారుకూడా విజృంభించారు. ఈవిషయంలో అత్మకూరునుండి వచ్చిన వార్తాంశాలను మీకు నివేదిస్తాము—

"ఫ్రబవరి 26 తేది నాయంకాలం 7-30 గంటలవ్వడు అత్మకూరునమితిఅధ్యక్షుడు, బి. డి. ఓ., ఎస్. ఇ. ఓ. గారలు శ్రీ రామాకృష్ణయ్యగారికి నంబంధించిన హాస్టలుపై అకస్మాత్తుగా దాడి జరిపారు. అరోజు శనివారంకావ్టి, మామూలుగా విద్యార్థులు నాయంకాలం పూర్తఅపోకాడు కాబ్టి, అనమయమైతే ప్రతీకారానికి అనుకూలంగా వుంటుందని ఒక చిన్న పథకాన్ని ముందుగా వేసుకొని ఈదాడి జరిపారని ఇక్కడ అందరూ అనుకొంటున్నారు. అంతకు రెండురోజులక్రితం అనం నంజీవరెడ్డిగారు అత్మకూరుకు వచ్చిపోయారట. ఈదాడి జరిగినరోజు బి.డి.ఓ. గారు క్యాంపు పోయి వుండినారు. నమితి అధ్యక్షుడు వారికి తీవ్రవంపింది అప్పటికప్పుడు పిలిపించారు. క్యాంపునుండి అప్పుడే తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటుండిన ఎస్. ఇ. ఓ. ను కూడా పట్టుకరమ్మన్నాడట. వీటినిబట్టి ఈ అది కార్డరు ఈదాడి విషయం ముందు తెలియదన్నమాట.

"హాస్టలులో వుండవలసిన విద్యార్థుల కంటే అనమయంలో తక్కువగానే వుండినారు. వార్డనును పిలిపింది అడిగితే భోజనం నాయంత్రం 6–30 గంటలకే ఇరుగుతుందని, అపిమ్మట విద్యార్థులు చదువుకోడానికి ఉపాధ్యాయుల వద్దకు పోతారని, అనమయంలో అవిధంగానే పోయివున్నారని, అరగంట వ్యవధియిస్తే అందరిని హాజరుపెట్టగలనని చెప్పాడట. అందుకు దాడిజరిపినవాడు అంగీకరించలేదట. ఈ మాటలు జరుగుతుండగా, దాడివిషయం తెలిసి కొందరు విద్యార్థులు వారింతటవాడు వచ్చారట. వారినిలెక్కలోతీసుకోవంటే, అధ్యక్షుడు నసేదిరా పిలువడదు పొమ్మన్నాడట. మొదటవున్న నంఖ్యనే వుదహరిస్తూ విజిటర్సు వున్నకంలో ముగ్గురూ నంతకాలు చేశారట. మరునాడు బి.డి.ఓ. గారు వార్డనును పిలిపించి స్టేట్‌మెంటు తానుచెప్పి, అతనిచేత నంతకాలు చేయించుకున్నాడట. కామాక్షయ్య జిల్లా కాంగ్రెస్ విప్లవవర్గంలోనివాడుకాబ్టి, ఎఱ్ఱా.సి. రెడ్డి– తిరువతినాయుడుగారల అనుచరుడు కాబ్టి, ఈప్రతికారచర్య తలపెట్టబడిందని ఇచ్చట జనవాక్యంగా వున్నది.

"నిజంగా హాస్టల్ల అవినీతిని అరికట్టడమే పరివుద్దేశ్యమైతే, హాస్టలులోని విద్యార్థుల గిన్నెలను, పెట్టెలనుకూడా లెక్కపెట్టవలసింది. జిల్లా నంజీవశాఖాధికారి దాడి జరిపినప్పుడు ఈవద్దతిని అనునరించాడుగదా! వీరుమాత్రం ఎందుకు చేయకూడదు?"

ఇదీ అవార్త—

నమితి అధ్యక్షుడు పెద్దమనిషి, నిందుకుంద అనిపేరు. ఇలాంటి వివాదకర విషయంలో వారు స్వంతంగా తలదూర్చి, తన అస్వతంత్రతను వెల్లడించుకోకుండావుంటే ఎంత బాగుండేది!

' ' '

10 తేది నాయంకాలం జిల్లా నంజీవశాఖాధికారి కావలి హాస్టలుమీద దాడి జరిపాడట. అది నరిగా విద్యార్థులు లోంచేస్తున్న వైమట. 210 మంది విద్యార్థులకుగా 93 మంచే వున్నారట. అవూట అపెండెన్సుకూడాలేదట. అహాస్టలు మేనేజిమెంటు శ్రీ తిరిపాలు అనేవారిదట. వారు అనమితి అధ్యక్షుని ఇలాకామనిషట. ఇదీ నంగతి.

హాస్టళ్ల అధ్యాయం ఈ వారానికి నమాప్తం. —మా. వి.

' ' '

తోటవల్లిగూడూరు పోటా

తోటవల్లిగూడూరుకుకూడా పెరిపోటా నాకర్యం కలిగింది. ఈగ్రామంలో నెల కొల్పబడిన ఎక్సేంజికి 14 తేది కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ ప్రారంభోత్సవం జరిపారు. గుంటూరు డివిజనల్ పెలిగ్రాఫ్ ఇంజనీరు శ్రీ ఎం. కె. ఎన్. రావుగారు ఈనంచర్యంలో జరిగిన నభకు అధ్యక్షత వహించారు. పెలిగ్రాఫ్ నబ్‌డివిజనల్ అఫీనరు శ్రీ ఎం. జయరామరావు నదస్యులకు స్వాగతమిస్తూ, నెల్లూరుజిల్లాలో జరుగుతున్న పెరిపోటా నౌకర్య విస్తరణ కథను వివరించారు. శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు మాట్లాడుతూ తన్మగామనికి అశీర్వదించుకొన్న ఈనౌకర్యం అన్ని వైదాకలగడం నంతోషదాయకమని వెలిబుచ్చారు. ఇందుకూరుపేట నమితి అధ్యక్షుడు శ్రీ అనం భక్తవత్సలరెడ్డి వందన నమర్పణం గావించారు.

ఈ ఎక్సేంజికింద రెండు వెట్టిక్ కాల్ ఆఫీసులు (తోటవల్లిగూడూరు, మాదరాజగూడూరు), 18 మంది వ్యక్తులకు పెరిపోటా కనెక్షన్లు ఇవ్వబడినవి. తోటవల్లి గూడూరుకాక; ఈమారు, మాదర్లవారిపాళెం, తోటవల్లి, పాపిరెడ్డిపాళెం, వరిగొండ, మాదరాజగూడూరు గ్రామాలకు ఈ నౌకర్యం విస్తరించింది. తోటవల్లి గూడూరు ఎక్సేంజికింద ఇవ్వబడిన కనెక్షన్లు, వాటినెంబర్ల వివరం:–

తోటవల్లిగూడూరు: వంగల్లు కోదండరామరెడ్డి (44), పొణకా బలరామరెడ్డి (33), పి. ని. ఓ (21), పెరిపోటా ఎక్సేంజి (20), కోడూరు వెంకటనుబ్బారెడ్డి (41), విశ్వేశ్వర బ్రదర్సుబిల్లు(28); ఈదూరు: ఈపూరు అనంతవర్మనారపరెడ్డి (45), నిత్యకళ్యాణి వెంకటేశ్వర బ్రదర్సుబిల్లు (30), రూరల్ బ్యాంకు (60), శేషారెడ్డి (23), ఆర్. నుందరరామానాయుడు (55), దింతంరెడ్డి వెంకురెడ్డి (50); మాదర్లవారిపాళెం: నాయుడు దశరథరామరెడ్డి (53), నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి (54), బి. శేషారెడ్డి (25); వరిగొండ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (40), మల్టీపర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీ (22), కోడూరు శేషారెడ్డి (24); పాపిరెడ్డిపాళెం: వేమారెడ్డి వెంకురెడ్డి (26); తోటవల్లి: వలువాది కొండయ్య(27); మాదరాజగూడూరు: పి. ని. ఓ. (23).

—మా. వి.

——

ఆంధ్రప్రదేశ్ - పబ్లిక్‌వర్క్స్‌శాఖ,

నెల్లూరు.

టెండరు నోటీసు

పనిపేరు:- ఫ్యాక్టరీల నుండి నెల్లూరు జిల్లాలోని డిపార్టుమెంటు స్టోరుంకు సిమెంటు నవ్వయిచేయుట.

నూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 9-4-66 తేదిన ప్రైవసికి కె. టు. ఫారములలో సీల్డుటెండర్లుతీసికొనబడును.

టెండరుడాక్యుమెంట్లు ఖరీదు రు. 20-40.

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది 30-3-66

టెండరు ధరావతు రుసుము రు. 5000/-

సి. హెచ్. జిగన్మోహనరావు,

నూపరింటెండింగ్ యింజనీరు,

నెల్లూరునర్కిలు - నెల్లూరు.

Before the Estates Abolition Tribunal CHITTOOR

O. P. No. 40 of 1966

Between:-

Jadi Mari Siddappa.

—Petitioner

AND

K. V. Ananda Subb Rao

—Respondent.

Please take notice that the above petition filed by the petitioner for recognition of his claim to a sum of Rs. 4,500- by way of compensation for his village of venugopalapuram in Karkambadi Estate in Chandragiri Tq. and to direct the respondent to redeposit that amount into court stands posted to 1—4—66 at 11 A.M. Objections, if any can be filed on the said date.

—G. RAGHAVACHARI

Advocate for the petitioner.

దుత్తలూరు పంచాయతీ
టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా దుత్తలూరు గ్రామపంచాయతీ ఆఫీసు భవన కట్టడమునకు 24-3-66 తేది గురువారం మధ్యాహ్నం 3 గంటలవరకు సీల్డుటెండర్లు తీసుకోబడును. ఎస్టిమేటు మొత్తం రూ. 5000 లు, టెండరు ధరావతు రూ 250 లు. మిగత వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

కండ్లగుంట వెంకటసుబ్బారెడ్డి
సర్‌పంచ్.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 1 of 65 O. S. 26 of 64
భీమా రామయ్య —వాది.
సాదా వెంకటరమణయ్య —ప్రతివాది.

వేలం ప్రకటన: ఈ నెంబరులో జప్తి కాబడిన ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా చరాస్తి (లారీ) 21-3-66 తేది పగలు 11 గంటలు మొదలు పైకోర్టు వద్ద వేలంవేయుదురు. గనుక పాటదార్లు కొనుగోలుచేయవచ్చును.

షెడ్యూలు: పి. పి. యఖ. 915 మోటారు లారీ in working order (Dodge) Upset price Rs. 8000.

—సి పరాంకుశరావు,
వాది అడ్వకేటు

డోన్ డి॥ ము॥ కోర్టులో

E. P. 174 of 65 O. S. 151 of 64
పొట్లపాటి నారాయణరెడ్డి - వాది(D.H.)
రెడ్డి నల్లారెడ్డి —ప్రతివాది (J. D.)

వేలంనోటీసు: పై నెంబరులోని ప్రతివాది తా॥ వర్తికొండతాలూకా జూటూరు గ్రామంలోని స్థిరాస్తులను పైకోర్టులో 31-3-66 తేదిన పగలు 10 గంటల నుండి వేలంవేయబడును. కాన పాటదార్లు ఎవరైనావచ్చి పాటలుచేయవచ్చును. వగైరా: ఆస్తివివరములు వాది అడ్వకేట్ గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—పి. ఆర్ వెంకట్రామయ్య,
వాది అడ్వకేటు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 235 of 65
కట్టా సోమయ్య —వాది.
1 మేడికొండ మాలకొండయ్య వగైరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరున వాది ప్రోనోటునుబట్టి రూ 429-50 లకు వగైరా ప్రతివాలమీద దావాతెచ్చినందుకు సబ్‌సర్విసు పరిశీలన నిమిత్తం 4-4-66 తేదీకి వాయిదా అయినందున ఆరోజు వుదయం స్వయంగాగాని, వకీలుద్వారాగాని ఉ. 10 గం. హాజరయి ఆక్షేపణలువున్న తెలుపుకొనవలసినది. లేనిచో ఎక్సుపార్టీగా యెంచబడునని తెలుపడమైనది.

—ఆర్. రామకృష్ణారెడ్డి,
వాది అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. No. 32 of 66
Old No. 475 of 65
రాయవరపు శంకరయ్య అండ్ సన్సు రెప్రజెంటు పై ఆర్. శంకరయ్య అండ్ ఆర్. పాండురంగాగుప్త —వాదులు.
తిరుమూరు చిన్నవెంకటరెడ్డి—ప్రతివాది.

తిరుమూరు చిన్నవెంకటరెడ్డిగారికి: పై నెంబరుదావాలో వాది వాఖలుచేసి ప్రతివాది నోటీసునిమిత్తం వాయిదా 9-4-66 తేదికి వేసియున్నది. ఆరోజు కోర్టుకు 10 గంటలకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలయును.

—యం. మల్లికార్జునరావు,
వాది అడ్వకేటు.

స్టీలు బీరువా స్కీము
నెం. 1

స్కీము ప్రారంభము 20-3-66
మెంబరు చేరుటకుగడువు 30-4-66
మొదటినెల డ్రా 12-5-66
స్టీలుబీరువా 78" × 36" × 19" అరలాకరు మరియు 4 అరలు కలది. పూర్తివివరములకు:

రావు అండ్ గుప్త
ఫర్నిచరు వ్యాపారులు,
నెం. 4, ఏ. సి. బిల్డింగు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

మాడరన్ స్టోర్సు,
క్లాత్ మర్చంట్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.
టెలిఫోన్: 421.

స్థలం అమ్మబడును

కందుకూరులో పోలీస్‌లైనుకు దగ్గరగా రాజవీధిలో కట్టెలడిపో పెట్టియుండే వాతాలూకు యింటిజాగా అందులోని రెండు పూరియిండ్లు, రెండు వేప, నాలుగు చింత చెట్లు కావితోసహా అమ్మబడును.

షేక్ కాలేషాసాహెబ్
(అదే యింట్లో కాపురం)

కావలి సబ్‌కోర్టులో

S. C. No. 342 of 65
సామి శేషాచలంశెట్టి —వాది.
5. పాలడుగు మాలకొండయ్య 6. అ. వెంకటనరసింహం —ప్రతివాదులు.

ఈ నెంబరు దావాలో 5, 6 ప్రతివాదులకు నోటీసుకుగాను 19-3-66 తేది వేయబడివున్నది. ఆరోజు వారు పైకోర్టులో పగలు పదిగంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు తీర్మానింపబడును.

—యం. కృష్ణమూర్తి,వాదిఅడ్వకేటు.

గుడివాడ సబ్‌కోర్టులో

VZA Sub court S. C. 217 of 63
E. P. No. 58 of 65
బండి వెంకటేశ్వరరావు —డి. హో.
నిమ్మగడ్డ హర్నీడు —జె. డి.

ఈ నెంబరులో జె. డి., డి. హో. కు యివ్వవలసిన డిక్రీ బాకీక్రింద షెడ్యూలు దాఖలా భూమి 18-4-66 తేది పైకోర్టు వారియెదుట బహిరంగంగా వేలం వేయబడును. గాన తెలియపరచడమైనది.

షెడ్యూలు: కృష్ణా డి॥ గుడివాడ సబ్ డి॥ వారి యిలాకా పైదవోలు గ్రామం తాలూకు R. S. 78 ఆఫ్ 2 య 1-47 ట్లు శేరీపల్లం భూమికి హద్దులు: [తూ] లింగంనేని నరసింహారావు వగైరాలభూమి [ద] లింగంనేని నరసింహరావు భూమి [ప] పెద్దా సీతారామయ్యగారి భూమి [ఉ] అట్లూరి నాగయ్య భూమి యీ హద్దుల మధ్య య 1-47 ట్లు మాగాణి. డి. హో. వాల్యు రూ 1250 లు. జె. డి. వాల్యు రూ 2500 లు. ఇ. సి. దాఖలా ఏమిన్ని అన్యాక్రాంతములులేవు.


—తుమ్మలపల్లి రాజగోపాలరావు,
వాది అడ్వకేటు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O.S. 310 of 58 E P. 267 of 64
కావిడి అన్నరుబి వగైరా —వాద్లు.
కావిడి మదారుసాబ్ —ప్రతివాలు.

వాదులవరం నోటీసు: ఈ నెంబరులోని ప్రతివాది తాలూకు ఆస్తులను పైకోర్టువారి యెదుట 20-4-66 తేదిన వుదయం 11 గంటలకు వేలంకాబడును. ఆస్తుల వివరములు పైకోర్టులో చూచుకొనవచ్చును.

—తాళంకి వెంకటసుబ్బయ్యశెట్టి,
వాది వకీలు.



జి. వి. శేషయ్య నెల్లూరు
ప్ర: 'అగ్గిపిడుగు'లో నటిస్తున్న నటుడు రామదాసుకు అదే తొలిచిత్రమా? ఆ చిత్రానికి సంగీతదర్శకులెవరు?
జ: అవును. సంగీతదర్శకుడు విజయా కృష్ణమూర్తి.

సి. వి. జి. కృష్ణ గూడూరు
ప్ర: మన పౌరాణికచిత్రాలను చూస్తుంటే మన దర్శకులు పౌరాణికగ్రంథాలను కూడా మార్చివేస్తారేమోనన్న సందేహము కలుగుతోంది. ఏమంటారు?
జ: సందేహమేముంది! మనకు యిక్కడ సినిమా 'వ్యాసమహర్షులు' తయారయ్యారు.

ఆర్. సి. వి. రెడ్డి కావలి
ప్ర: 'వీలునామా', 'అనుబంధాలు'లో పద్మనాభం ప్రేయసిగా నటించినామె ఒకరేనా?
జ: 'వీలునామా' నేను చూడలేదు. 'అనుబంధాలు'లో నటించినామె స్వర్ణ. గీతాంజలి సోదరి.

బి. వి. సుబ్బారెడ్డి అల్లూరు
ప్ర: 'డాక్టరు చక్రవర్తి'లో నాగేశ్వరరావు చెల్లెలుగా నటించినామె యెవరు?
జ: వాసంతి.

వి. శేషురెడ్డి గూడూరు
ప్ర: రిపబ్లిక్ ప్రొడక్షన్స్ తొలిచిత్రమేది?
జ: 'పెళ్ళినందడి'.

వి. ప్రభాకరరావు విడవలూరు
ప్ర 'మూగమనసులు' ఔట్‌డోర్ షూటింగ్ గోదావరిలో జరుగుతున్నపుడు పడవ మీదవుండిన సావిత్రి కాలుజారి నదిలో పడగా, ప్రక్కనున్న నాగేశ్వరరావు రక్షించాడట- ఇది నిజమేనా?
జ: నిజమేనట.

ఎన్. వెంకటసుబ్బయ్య కావలి
ప్ర: రామారావును నటుడుగా గుర్తించే బదులు, సర్కస్‌లోని ఒక బఫూన్‌తో సమానంగా పోల్చుకోవచ్చునంటారు నా స్నేహితులు. ఆ మాట పొరపాటని నేనంటాను. మరి మీరేమంటారు?
జ: మీ ఫ్రెండ్స్ నాగేశ్వరరావు అభిమానులైవుంటారు. ఇలాంటి వాదాలతో అనవసరంగా ఘర్షణపడకండి. మధ్యలో ఇరుకునపడేది అభిమానులే.

ఇ. టి. రామారావు కావలి
ప్ర: భరణీవారిచిత్రంలో హీరో యెవరు?
జ: నాగేశ్వరరావు.
ప్ర: ప్రసిద్ధిగాంచిన నటీమణులుండగా అన్నపూర్ణావారు afterall కాంచనను హీరోయిన్‌గా బుక్‌చేశారేమి?
జ: afterall కాంచనతోకూడా మంచి చిత్రాన్ని నిర్మించగలమని చెప్పేందుకు!

కమలాకరరెడ్డి ఇనకపాళెం
ప్ర: హనుమంతునిపాత్రనుధరించిన అజిత్ సింగ్, రేలంగిలలో అపాత్రకు ఎవరు బాగున్నారు?
జ: వాయిస్‌డబ్ చేస్తే అజిత్‌సింగ్ బాగానే వున్నాడు.

ఛాజార సూల్ కనిగిరి
ప్ర: 'ఇద్దరొక్కన' లో నాగేశ్వరరావుకు బదులు రామారావు అయితే బాగుంటుందని నాఉద్దేశ్యం. మీరేమంటారు?
జ: ఏక్సరరీసేది మీరుకాదుగా!

సోడా సుబ్బులు కావలి
ప్ర: నవయుగ డిస్ట్రిబ్యూటర్సుకు సంబంధించిన చిత్రాలలో నటించనంటాడట- రామారావు. కారణం?
జ: నవయుగవారు నాగేశ్వరరావు మనుషులని, రామారావుచిత్రాలను వారు సవ్యంగా నడిపించరని ఆయన భయం. ఈ ఇద్దరిమధ్య నవయుగవారి వ్యాపారం దెబ్బతింటోంది!

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> శ్రీ కొలను బ్రహ్మానందరావు,
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
> మద్రాసు—33.

నాగేశ్వరరావు టెంకాయతోపు
ప్ర గౌరీప్రొడక్షన్స్‌వారు ఈ పర్యాయం తమచిత్రంలో కాంతారావును వదలి శోభన్‌బాబునుబుక్ చేశారు. ఇందులో కూడా పార్టీపక్షపాతంవుందా?
జ: ఇందులో పార్టీలేమీలేవు. ఆ చిత్రానికి శోభన్‌బాబు సాకర్యంగా వుంటాడని ఆయనను తీసుకున్నారు, అంతే.

చలమయ్య ముత్తుకూరు
ప్ర: 'శ్రీకృష్ణపాండవీయం'లో లక్క ఇల్లు తగులబెట్టినపుడు భీముడు తన తల్లిని సోదరులను మోసుకొనిపోతుంటే వారికి మెలకువరాదేమి?
జ: అంత గాఢ నిద్రలో వారున్నారన్న మాట!

పి. ప్రసాదరావు గూడూరు
ప్ర: 'జమీందారు'లో సమ్మడికి తన తమ్ముడు ఇన్‌స్పెక్టరని తెలియదా?
జ: ప్రజలు అమాయకులుగాదని ఆచిత్రం నిరూపించిందికదా!

ఎన్. శాంత నెల్లూరు
ప్ర: పద్మనాభం, చలం హాస్యంలో రేలంగికి తీసిపోరంటాను. మీరేమంటారు?
జ: ఆమాట అయిద్దరూ అనరు.

—

కూనిరాగాలు

(3 వ పేజీ తరువ)

అని చర్చిల్ వాక్యార్థం. మన విద్యాసంస్థల భవన నిర్మాణాల్లో యీశ్రద్ధ ఎన్నిచోట్ల కనపడుతుంది? ఇప్పుడిదంతా ఎందుకు చెప్పవల్సివచ్చిందంటే మొన్ననే వి. ఆర్. హైస్కూలులో నిర్మించిన నూతనగదులను చూడడం తటస్థించింది. ఎంతలో ఎంత మార్పువచ్చింది అని ఆశ్చర్యపడిపోయాను. ఎంత అందంగా, చినిర్మలంగా తయారైంది వి. ఆర్. హైస్కూలిప్పుడు అని అనిపించింది. ముఖద్వార ప్రవేశంలో ఆ గోడకు పొకప్రక్క ప్రపంచపటం-రంగు రంగుల్లో అందమైన పెయింటింగ్సులో పెద్ద పటాలు. చతుర్మన ప్రాంగణంమధ్య పూల చెట్లు-పచ్చిక-ఒకచిన్న ఆరామం-అక్కడక్కడా చిన్న నీటికొలనులు, ప్రాంగణం నాలుగువైపులా క్లాసుగదులు, ప్రతి క్లాసు ముందూ వరండాలో సిమెంట్‌తోకట్టిన పొక పేస్టుపేపరు బాస్కెట్‌లాంటి దస్తుబిన్ను. ఓహో! ఎంత పరిశుభ్రమైన వాతావరణం అనిపించింది! మేము చిన్నప్పుడు చదువుకొనేటప్పుడు యిది వి. ఆర్. హైస్కూలా? లేక బందెలదొడ్డా? అని అనేవాళ్ళం. ఇప్పుడట్లా అనుకోడానికి వీలు లేకుండా సుందరంగా తీర్చిదిద్దారు హెడ్మాస్టరు రామలింగారెడ్డి. ఆయన కళాహృదయం, శ్రద్ధాసక్తి అనుభవమువున తొంగిచూస్తున్నది. శ్రద్ధచూపే వ్యక్తి వుండాలిగాని ఏమైనా చేయవచ్చు, మట్టిని సైతం మాణిక్యంగా మార్చవచ్చునని పిస్తుంది. అదే పాతవురాతన బంటెలదొడ్డి దృశ్యచ్ఛాయభావం యీ హైస్కూలుకు పదివారల దూరంలోనేవుంటే వి. ఆర్. కాలేజికి వర్తింపజేయాల్సి వుంటుంది. కాలేజికూడా యీ ప్పుడు యిట్లా తయారయ్యేది? ఆరోజుకోసం యెదురుచూద్దాం.

• • •

నెల్లూరుజిల్లా పై మన ఘనతవహించిన ఆంధ్రప్రభుత్వంవారు తీసిన డాక్యుమెంటరీ సినిమా పూర్తయి, దాదాపు విడుదలకు సిద్ధంగా తుదిమెరుగులు దిద్దుకొంటూవున్నదట. ఇలాంటి డాక్యుమెంటరీ సినిమాఒకటి తీస్తున్నట్లు, అది పూర్తవబోతున్నట్లు సడీసప్పుడులేకుండా మనవారెవరికీ తెలియకుండానే జరిగిపోయినట్లున్నది. ముందుగా యీ నెల్లూరు ప్రాంతీయులలో విషయజ్ఞులైన కొందరితో పొకఅనధికార సంఘాన్ని యేర్పరిచి వారిసూచనలు-సలహాలు తీసుకోవాలని ప్రభుత్వానికి తట్టినట్లులేదు, ఏదో జిల్లా అధికారులు, జిల్లా సమాచారశాఖ కార్యాలయంవారు పంపిన రిపోర్టులనుబట్టే యీ డాక్యుమెంటరీ రూపొందినట్లున్నది. దీనిలో వెండితెరమీద ఏమేమి దర్శనమిస్తాయో యింకా వివరంగా తెలియడం లేదుగానీ, నెల్లూరు థర్మల్ స్టేషన్, పెన్నానది, కనిగిరి రిజర్వాయరు, రాళ్లపాడు ప్రాజక్టు, గూడూరుగనులు, ముత్తుకూరు సముద్రతీరం, పువ్వుపరిశ్రమ తావులు మాత్రం కనపడ్తాయనీ, యీడాక్యుమెంటరీ చూసింతర్వాత అబ్బో నెల్లూరు ఎంతగా అభివృద్ధిఅయిందో అనేప్రచారం బావటుచి చాలవున్నాయనీ అంటున్నారు ఏమైనా యీ ప్రచారంకూడా కళాత్మకంగా జరిగిందో, లేక కళపేరుతో పొట్టి ప్రచారమే వున్నదో ఆసినిమా చూస్తేగాని తెలియదుగదా! దాని విడుదలకోసం వేచి చూస్తాం.

ఈసందర్భంలో డాక్యుమెంటరీ చలనచిత్రకళావేత్తలలో అగ్రశ్రేణికిచెందిన నెల్లూరీయుడు స్వర్గీయ డాక్టర్ పి.వి. పతి (పిట్ట మండలం వెంకటాచలపతి)గారు జ్ఞాపకానికొస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతిగడించిన గొప్ప డాక్యుమెంటరీ ఫోటోగ్రాఫర్ డాక్టర్ పతి. ఫ్రెంచిలో మంచి రచయిత కూడా. స్వర్గీయ పతి నిర్మించిన Where the Jamuna flows' అని యమునానదిపై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రాన్ని న్యూయార్క్ కంపెనీవారు విడుదలచేశారు. బర్మాషెల్ కంపెనీకి 'మాన్‌సూన్' రంగుల డాక్యుమెంటరీని నిర్మించి ఆంధ్రగ్రామదృశ్యాలకు దివ్యత్వాన్ని ప్రసాదించారు. నేను కోరుకొనేది ఆయన బాణీకి పొక అనుకరణంలో అయినా యీ నెల్లూరు డాక్యుమెంటరీచిత్రం వుంటే చాలునని మాత్రమే. మరొకటి 'Social welfare in Andhra' అని ఆంధ్ర ప్రభుత్వంవారు యీమధ్యనే నిర్మించిన డాక్యుమెంటరీ సినిమాలో మన వాకాడు హాస్టల్సులో విరివిగా షూటింగ్ జరిపారట. ఇదికూడా విడుదలకు సిద్ధంగా వుందంటున్నారు.

ఈ నెల్లూరు డాక్యుమెంటరీ సినిమాల దృష్టి యిట్లావుంటే, నెల్లూరుపై అసలు సినిమావాళ్ల దృష్టి యెక్కువగానే వున్నట్లున్నది. మొన్నీమధ్యనే "కన్నెమనసుల" స్టార్సును విజయమహల్ సి. చంద్రారెడ్డిగారు తీసుకొచ్చి కొన్ని నెల్లూరుస్థలాలు చూపగా నెల్లూరుచెర్వు ప్రాంతం ఎంతో అనుకూలంగా వుందని నిర్ణయించుకొన్నారు గాని; ఆఖరుక్షణంలో శ్రీ అదుర్తి సుబ్బారావు నెల్లూరునగరానికి అంత సమీపంలోఐతే షూటింగ్ సాధ్యపడదని కొట్టేశారట. ఇక పోతే ఇప్పుడు 'వల్నాటియుద్ధం' తీసిన రామినీడుగారే ఇద్దరొక్కన తీస్తున్నారు గనుక కొన్ని నెల్లూరు చారిత్రక స్థలాల్లోనే బాగా షూటింగ్ తీయించాలని పట్టుదలతో వున్నారట.

——

శేవాలెక్కి పద్యాలు

జిల్లాకాంగ్రెస్

సిగ్గువిడిచినారు సిగలట్టుకుంటారు
రచ్చకెక్కినారు రెచ్చిపొయ్యి
తమలోతాము, కన్నతల్లి కాంగ్రెసునంస్థ
మంటగలసె, వ్రణము మానెటట్లు!

ప్రొద్దుపోక మనము పోట్లాడుకుంటుంటె,
గ్రుద్దులాడుతుంటె ముద్దుగారకు
సాకుదీసుకొని ఏకిపారేస్తుంది
వచ్చెఎన్నికల్లొ వామపక్షం!

పెద్దపెద్దవాళ్ల పెనుగులాడుతువుంటె,
కత్తిసాముజేస్తె కలయబడితె
ఓటొ గెలుపొ కడకి చూడాలనివుంది
అయితె పార్టిదృష్టి అతిశచెడ్డ.

పోతుగడ్డమింద పుట్టింది మునలమ్మ,
రాచపుండు, నిప్పు రాజుకుంది
కుదుటబెట్టెమనిషి కూడగట్టేవ్యక్తి
లేదు, మనముజెపితె లెక్కజెయరు.

అంతఃపురకలహాలివి
అంతటితోనర్దుకొని యిరువర్గమ్ముల్
శాంతి నెలకొల్పుతాయొ
వంతాలకుబూని నవులపాలౌతాయో.

పురుష భరణం

అతివాదకమ్యునిస్టులు
మితిమీరిచరిస్తె తాము మినముడిస్తె
శృతిమించి, దొరతనమ్మెదొ
బ్రదువుదెరువుజూపె వేసి బందికానలొ.

వస్త్రమంచమిచ్చి, వరుపిచ్చి, దిండిచ్చి,
కప్పుకొను రగ్గు దుప్పటిచ్చి,
కాఫి, ఇడ్లియిచ్చి రాపాడసాగింది
పాతగాథ తెలుసు పాఠకులకు.

క్రొత్తస్కీము కత్తిసుత్తి సోదరులకు
బంధితులకు పురుషభరణమివ్వ
దలచె హైకమేండు క్రాచుబాముల కావు
పాలుబోసె ఎంత పావభీతి.

కాంగిరెసులొజేరి కష్టాలుబడనేల?
కూడు గుడ్డలేక కుమలనేల?
కలసిపోండి రైటుకమ్యునిస్టులుగాండి!
సులభమైనమార్గం సుఖపడండి!

వాదోపవాదాలు

ఏకలవ్యుడు

(8 వ పేజీ తరువాయి)

బినా, పైని వివరించిన పరిస్థితి తప్పలేదు.

అనగా పెద్ద వ్యాపారినీ, పెద్దరైతునూ అదుపులో పెట్టగల రాష్ట్రప్రభుత్వాలు రాకపోతే, మిగిలిన భాగ్యగత్తలెన్నివడినా, పరిస్థితి అధ్వాన్నమై, అట్టి అధ్వాన్నం-చతుర్మధ్యపు అవస్థలో ఆందోళనకు సిద్ధమైన రాజకీయ పక్షాలుండగా, ఒకసారి ఆందోళన ఆరంభమైతే మరి దానిని కంట్రోల్‌జేసే శక్తిలేని రాజకీయ పక్షాల నాయకులు రంకెల్లగా, దేశంలో అల్లకల్లోలము కాదువ?

దేశనాయకులారా? ఈకథ ఇంతేనా? ఇందుకు తిరుగులేదా?

18 ఏండ్ల సంపూర్ణ స్వాతంత్ర్యంలో దేశాన్ని అన్నానికి స్వయం సమృద్ధం చేయలేక పోయినారు. పోతేపోయె! ఉప నయనమునాటిమాట వున్నది సుమీ అని దేశదేశాలు గాలించితెచ్చి తిండి పెడుతున్నారు! అదీ, దేశంలో సేకరణ, రేషనింగ్, ఇన్నీ కలిపితే కావలసినంత ఆహారం వుండవలెనుగదా, ఈ క్షోభ ఏమిటిది?

విద్యార్థుల ధర్మాన్ని మరిస్తే మరచినాకు, వివేకాన్ని పూర్తిగా కోల్పోవడం అపాయకరంగదా! రానున్నవి ఎన్నికలు!

. . .

పంజాబ్ సూబా, మహారాష్ట్రంవలె లక్ష్యమైనది. కేరళలో ప్రతిపక్షప్రభుత్వం పతనం చేయబడిన తర్వాత వచ్చిన పరిస్థితి, ఆ ప్రతిపక్షం యితర పక్షాలతో (పాలించే పక్షంలోని ప్రముఖులతోసహా) కలిసి భాషా ప్రయుక్త ఆందోళన జరిపే నరికి కాంగ్రెస్ మహాసంస్థ ఎదుర్కొనవలసిన అగ్నిగుండాన్ని గమనించి, నాటి కాంగ్రెస్ నాయకులాలు తంత్రీని ఒప్పించి, మహారాష్ట్రులకు రొట్టెవిరిగి నేతిలో పడేటట్టు చేసింది. ఆందోళన సాగినప్పుడు కాల్పించిన అపఖ్యాతి మొరార్జీ పాలబడిబడినది; కేంద్రప్రభుత్వం మహా సమర్థుడైన మంత్రిని (దేశ్ ముఖ్) పోగొట్టుకున్నది. కడకు మహారాష్ట్రం రానేవచ్చింది-వివాదంలో వుండిన బొంబైతోసహా!

మాస్టర్ తారాసింగ్ పంజాబీసుబా అడిగినాడు గనక ప్రతాపసింగ్ కైరోన్ వద్దన్నాడు. నెహ్రూ గట్టిగా కైరోన్‌పక్షాన నిల్చినాడు. దేశమంతా సంతోషించింది. ప్రతిపక్షాలవారు కొందరు సూబాగొడవలో తారాసింగుకు అనరాయిచ్చే ప్రయత్నాన్ని ప్రజలు హర్షించలేదు.

దారిగానక, సూబాకోసం ఆత్మాహుతుల ఉద్యమం, అందుకు వ్యతిరేకంగా ప్రాణాంతక ప్రయత్న ప్రకటనలు, అబాపతు కొన్నిదర్యలు జరిగి, పరిస్థితి చల్లబడింది.

ఇంతలో పాకిస్తాన్‌తో యుద్ధంవచ్చింది. అందులో హిందూ-సిఖ్ భేదం కరిగిపోయింది. యుద్ధం ఆగిపోగానే, ఆ వాతావరణంలో మళ్ళీ సూబాప్రశ్న వచ్చింది. ముఖ్యమంత్రి, గృహమంత్రి దర్బారాసింగ్ వంటి ప్రముఖులు ఆక్షేపించినా, సూబాదానం జరిగింది.

ఇందిరాగాంధి స్వయంగా ప్రధానియై ఈపని చేయించింది. పర్యవసానం: ఒక ప్రతిపక్ష రాజ్య పతనానికి, రెండు ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాలకు నెహ్రూబిడ్డ కారణమైనది.

ఇక ఎంతమంది ప్రాణాదారాల పడతామన్నా, సూబాకార్యం ఆగదు. ఏది ఏమైనప్పటికీ దాహమైన వెంటనే బావి త్రవ్వుకుంటున్నాము, దప్పి తీర్చుకుంటున్నాము; యిది కొంత నయంగదా!

. . .

కాశ్మీర్ సమస్యకు ప్రాజ్ఞులైనవారు కొన్ని పరిష్కారాలు సూచిస్తున్నారు. ధీరులైనవారు సమస్య అనేది ఎప్పటికీ లేకుండాజేసేమార్గం సూచిస్తున్నారు.

ఏదారినపోతే మందిదని భారత్-పాక్ నాయకులు నిర్ణయించుకుంటారో తెలియదు. నిర్ణయ సామర్థ్యాన్ని వీరుగోల్పోతే, చరిత్ర సాయానికి వస్తుందిలెండి,

కాలపురుషుడు కాశ్మీర్‌రంగాన యిక ఓపిక వహించేటట్లుగా లేడు.

ప్రాజ్ఞుల సూచన నెం. 1.: రెండు కాశ్మీరులున్నవి. ఒకటి పాక్ అధీనంలో వున్నది. దానిని ఎట్లయినా పొందవలెనని భారత్ అనలేము. ఇది గొప్ప విషయం. కాని లోకానికి సంగతి తెలియదు. కావున, ప్రపంచానికి నోటీసిచ్చి, ఆ భాగాన్ని అటు, ఈభాగాన్ని ఇటు కల్పివేయడం ఉత్తమం. కింగ్స్లీమార్టిన్‌వంటి భారతబంధువులుచేసి సూచన యిట్టిది.

ప్రాజ్ఞులసూచన నెం. 2.: కాబినెట్ మిషన్‌ప్లాన్ అనేదానిని పాక్ పూర్వనాయకులు, భారత నాయకుల భేదభావం లేకుండా అంగీకరించివుండిరి. కాలవైపరీత్యంవలన ఆపరిస్థితి తారుమారైనది. కాని, ప్రపంచజ్ఞానం కలిగి వర్తించి ఆనాటి ఏకీభావపు సారాంశాన్ని నేడు కాన్‌ఫెడరేషన్ (ఉమ్మడి రాజ్యవ్యవహార వ్యవస్థ) ద్వారా పొందడం మేలు. తేపతేపకు భారత-పాక్ రాజ్యాల మధ్య పేచీలు రాకుండా పోవడానికి యిదేమార్గం. ఒక దిర్ఘమైన శాశ్వత పరిష్కారం. జయప్రకాశ నారాయణ, లోహియా, రాజాజీవంటి నాయకులుకూడా ఈ సూచనను బోషిస్తున్నది.

రెండవ సూచనను నెహ్రూ అవరించెను, ప్రకటించెనుగూడా. ప్రకటనకాగానే నిరాకరింపబడినది-పాక్ ప్రభువులచేత. అప్పటికీ, యిప్పటికీ వారిలో మార్పు వచ్చిందని కొందరి విశ్వాసం.

పాక్ నాయకులలో మార్పురాకుంటే, ధీరులైనవారు చెప్పిందే పరిష్కారమార్గం. అఖండ పాక్-భారతావనికై నిర్విరామంగా కృషిచేస్తూ మన రక్షణను సుదృఢం చేసుకోవడం.

మనశక్తి పెరిగినకొలదీ అయూబ్ భయపడుతున్నాడు. మనకు ఆయుధాలు, ఆర్థిక సాయం ఎక్కువగాయిచ్చి అమెరికా మనవలన తన సీమకు అపాయాన్ని పెంచుతున్నదట.

ఇంతకూ రష్యాలోవున్నది విన. ఆ రాజ్యం మన అండన గట్టిగానిలిస్తే పాశ్చాత్య రాజ్యాలు (అమెరికాతోసహా) ఆ దారికే వస్తారు. చరిత్రాత్మకమైన తాష్కెంట్ ఒప్పందంద్వారా పాశ్చాత్యరాజ్యాల కూటనీతికి, దుర్జనపద్ధతికి రష్యా విరుగుడు కనిపెట్టింది. రష్యా రాజకీయాలు తేవని మేమనము. అనప్పటికీ, కాశ్మీర్ రంగంలో సోవియట్ యూనియన్‌పాత్ర ప్రపంచ రాజకీయాలలోనికి నూత్న అధ్యాయాన్ని ప్రవేశపెట్టినది.

సాంప్రదాయికమైన తన 'స్పర్ధ' (Struggle) సిద్ధాంతానికీ, పాశ్చాత్యుల మామూలు కూటనీతికీ-రెంటికీ విరుద్ధమైన ధోరణిని తాష్కెంట్‌లో అవలంబించి, సోవియట్ యూనియన్ ఒక నూత్నసామ్యమార్గానికి నాంది ప్రస్తావన చేసినది.

క్యూబాలో మంది ఉపసంహరణ, టెస్ట్‌బాన్ ట్రీటీ (అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధానికి ఒప్పందం) ఆ తర్వాత ఈ తాష్కెంట్ ఒప్పందం ఆధునిక రష్యా పరిపాలకుల సహజీవనవాక్యంలో సారమున్నదని తెల్పుతున్నవి. ఇందులో వారికి రాజకీయ ప్రయోజనం మెండు. ఐనా, లోకానికి మేలేగనక, ఈ ధోరణి పురోగమించగల అవకాశం వున్నది.

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

దించవలెనని ప్రతిపక్షాలు పట్టుబట్టటం మాకర్థం కావడంలేదు.

. . .

ఘనాసీమలో ఉంక్రుమా రాజ్యాన్ని పునరుద్ధరించ వలెననే ప్రయత్నాలు సాగుతున్నవి.

చైనా మనమీదకు వచ్చినపుడు మనకు ఆయుధాలను సప్లయిజేసిన బ్రిటిష్‌వారిని ఈ ఘనుడు నిందించాడు! కావున మన ప్రభుత్వం ఈసీమలోని కొత్తప్రభుత్వాన్ని గుర్తించక పోవడానికి కారణం లేదంటున్నారు.

ఉంక్రుమా తొందరపాటువలన, సైంటిఫిక్ సోషలిజం', 'రష్యన్ల తోడ్పాటు' 'చైనాగొడవ' మన జనానికి సర్వానర్థం కలిగించినవి.

ఉంక్రుమాను పడగొట్టినవారి ప్రభుత్వాన్ని గుర్తించడంలో మనకూ రష్యన్లకూ కాస్త మెరమెరలు కలుగుతవేమో తెలియదు.

ఆఫ్రో ప్రభుత్వాల అభిమాన దురభిమానులతో నిమిత్తంలేకుండా, వాస్తవంగా ఆసీమలలో ఎవరి ప్రభుత్వాలు నిల్చివుండగలవో వాటిని మనం గుర్తించక తప్పదు. ఉంక్రుమా విధానాలన్నీ మనకిష్టం లేకున్నా, మనం ఆతల్ ప్రభుత్వాన్ని గుర్తించలేదా?

In the Court of the District Munsif of ADONI

O. S. 95 of 61 E. P. 68 of 65

Thumbalabeedu Eswarappa —Decree Holder.

1. Jeera Amaranna, 2. Jeera Sivamma—Judgment debtors.

COURT NOTICE

Take notice that the schedule lands of the Judgment debtors will be sold in court auction on 15-4-1966 at 11 a. m. Intending purchasers may come and bid in court auction on that day.

SCHEDULE

Lands situated in Kallubhavi within Adoni Municipal limits in the Registration district of Kurnool and within sub registration district of Adoni as per details below:-

Kind	S. No.	A—C	Taram
S Punji	158	6-71	13-15
do	96-C	1-90	3-75
do	98 out of	1-41	1-56

Bounded as follows:-

East Land of Akkanagamma West: Land of Thimma Reddy North. S. No. 97-E. South: Vanka. Upset price fixed at Rs. 1500/- subject to mortgage dated 20-10-56 for Rs. 2,400.

—D. L. Gangadara Chetty.
D. H. Advocate.

చింతలపూడి డిస్ట్రిక్టు మునసబ్ మేజస్ట్రేటు కోర్టులో

E. P. No. 18 of 1966

S. C. 767 of 62 E.D.M.C. file

కటకం సుబ్బమ్మ్యాం గుళ్ళపాడు —వాది (డి. హో.)

చీకటి సీతారామయ్య, మల్లాయగూడెం —ప్రతివాది.

డి. హో. పట్టికేషన్: ప్రతివాది తాలూకా దిగువ షెడ్యూలుదాఖలా చరాస్తి 18-4-66 తేదీ ఉదయం 11 గంటలు లగాయతు సదరు కోర్టువారివల్ల అప్పాయింటు కాబడే అమీనాగారివల్ల మల్లాయగూడెం గ్రామంలో వేలంకాబడును.

—: షెడ్యూలు :—

1. అర్ధకొమ్ముల నల్ల ఎద్దు సుమారు ఆరు కాడులుగలది రూ. 50, 2. కోరకొమ్ముల గేదె సుమారు 2 కాడులుగలది రూ. 100, 3. నిలువుకొమ్ముల ముఖమున నల్లమచ్చగలది సుమారు 6 కాడులుగలది రూ. 80, 4. నిలువుకొమ్ముల మెల్లపెయ్య సుమారు 2 కాడులుగలది రు. 80, 5. డిటో సుమారు 1 కాడుగలది రు. 80, 6. పోడితల యెల్లగిత్త దూడ సుమారు 1 కాడుగలది రు. 50, 7. పోడితల మెల్లపెయ్య సుమారు 1 కాడుగలది రు. 50.

—కథంపెట్టు వెంకటసుబ్బారావు,
డి. హో. అడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

Tenali S. C. No. 32 of 64

E P. No. 3 of 66

దేవిరెడ్డి రామిరెడ్డి —వాది.

అన్నపురెడ్డి క్రిష్ణయ్య —ప్రతివాది.

ప్రతివాది తా॥ యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని హైకోర్టులో 4-4-66 తేదిన యాలం చేయబడును.

షెడ్యూలు: 1. కనిగిరి తా॥ గానుగపెంట గ్రామములో నె 21 కు పట్టాదాఖలా సర్వే నెం 150/5 యు 0-88 ట్లు 0-36హె, శిస్తు 0-65 లుగల మెట్టభూమిన్ని సర్కారు పాటరూ 180 లు 2.డిటో నె 510 కు పట్టాదాఖలా సర్వే నె 150/12 కు యు 1-01 ట్లు 0-41 హె, 0-75 లు శిస్తుగాల భూమిన్ని సర్కారుపాట రూ. 200 లు.

—సి. పురుషోత్తంరావు, ప్లీడరు.

ఇంటి జాగా అమ్మబడును

నెల్లూరు వేదంవారి అగ్రహారములో 'విజయమహల్' ఎదురుగావుండు నుమారు 73 అంకణముల ఖాళీజాగా అమ్మబడును. వలయువారు మాతో సంప్రదించండి.

B. KRISHAN RAU,
13/144-1 Mutharajuvari St.,
NELLORE-1.

గుడ్డిదున్నపోతుఅమ్మకం

ముర్రాజాతి దున్నపోతు, మంచివైజు, రెండుయేండ్ల గలది ఒకకన్ను గుడ్డి, ఒక కన్ను పారకమ్మివున్నది. గానుగలకును వగైరా పనులకు బాగుగా ఉపయోగపడును. సరసముగా యివ్వబడును.

వివరములకు: నెల్లూరు వెంకటరెడ్డి, మద్దూరుపల్లెపోస్టు, రాపూరుతాలూకా.

ఇండ్లస్థలం అమ్మబడును

కావలిటీచర్సు కాలనీకి ఉత్తరంగా రైలు స్టేషనుకు పడమరగా కాలేజీ ప్రక్కన కట్టదానికి తూర్పున 40 గజాల దూరంలో ఉండే 78 అంకణముల ఖాళీస్థలము అమ్మబడును. వలయువారు క్రిందివారిని సంప్రదించండి.

ఎ. సర్వేశ్వరరావు,
కొత్తపాలెం,
వయా కోట - నెల్లూరుజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అమకపు నోటీసు

* * *

ఈ క్రింద వివరించిన ప్రకారం కావలి రేంజిలోని కర్తెంకూపులు, మైనర్ ఫారెస్టు ప్రొడ్యూస్, తంగేడు మరియు రేలచెట్టు పట్టలయానిట్లు, రాతిగనులు, కాస్యూరినా ప్లాంటేషన్ కూపులు; గొల్లపాలెంలోని జీడిమామిడి పిక్కలు మరియు కావలి రేంజిలోని కర్రేడు ఆర్. ఎఫ్. లను డిస్ట్రిక్టు ఫారెస్టుఆఫీసర్‌వారి ఆఫీసు, నెల్లూరునార్తు, నెల్లూరునందు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, నెల్లూరు నార్తు డివిజన్, నెల్లూరు వారిచే ఉదయం 12 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును.

కర్తెల కూపులు	14-4-1966
	15-4-1966 మరియు
ఎమ్. ఎఫ్. పి. యూనిట్లు, తంగేడు మరియు రేలచెట్టు పట్టలయూనిట్లు రాతిగనులు	21-4-1966 మరియు 22-4-1966
కాస్యూరీనా ప్లాంటేషనులు	22- 8-66
జీడిపప్పు విత్తనములు	30-12-66

వేలముపాటలో పాల్గొనదలచిన పాటదారులు డిస్ట్రిక్టు ఫారెస్టుఆఫీసరు, నెల్లూరు నార్తువారినుండి స్వయంగాగాని లేక పోస్టు ద్వారాగాని యితర వివరములు పొందగోరడమైనది.

సి. భాస్కరరావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
నెల్లూరునార్తు - నెల్లూరు.

పసిరికలు - కామెర్లు
భయపడపనిలేదు
డాక్టరు సి. రంగయ్యంగారు.
రంగనాయకుల పేట—నెల్లూరు

జమీన్‌రైతు

సంవత్సర చందా రు. 10-00
6 నెలలు „ 6-00

[illegible]

నెల్లూరు శ్రీరాం ఎర్‌కండిషన్డ్ థియేటరువారు మీకు
నూతనసంవత్సర శుభాకాంక్షలను అందజేయుచూ

ఉగాది కానుకగా



రాజ్యం పిక్చర్సువారి

★★★ శకుంతల ★★★

చిత్రమును **23-3-66** నుండి ప్రదర్శించనున్నారు

రోజూ 3 ఆటలు — ఆదివారం 4 ఆటలు

యన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి,
పద్మనాభం, ఇ. వి. సరోజ, బేబి పద్మిని నటించినది.

డైరెక్షన్: కె. కామేశ్వరరావు — రాజశ్రీ విడుదల.

20-3-66 తేదినుండి రూ. 2-85 క్లాసు టిక్కెట్లు అడ్వాన్సుగా యివ్వబడును.

Note. Rs. 2-85 Class Tickets will be sold in advance from 20-3-66 for any day and any show.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)